జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

కృష్ణ గురువారం 11 జూన్ 2026 సంపుటి : 01 సంచిక : 166 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## విదేశీ పర్యాటకులను రప్పించడమే లక్ష్యం

- ఐఏటీవోతో రాష్ట్ర పర్యాటక శాఖ ఒప్పందం
- విశాఖలో సెప్టెంబర్ 10 నుంచి 12 వరకు వార్షిక సదస్సు
- మంత్రి కందుల దుర్గేశ్ సమక్షంలో ఒప్పందం
- రాష్ట్ర పర్యాటకాభివృద్ధిని ప్రపంచానికి పరిచయం చేస్తామన్న మంత్రి

# దేశ గమనాన్ని మార్చిన మోదీ పాలన




- సరైన సమయంలో, సరైన స్థానంలో దేశానికి మోదీ సరైన నాయకుడని వ్యాఖ్య
- అధికారం కోసం కాకుండా, దేశ ప్రయోజనాల కోసమే ఎన్డీయే ఏర్పడిందని స్పష్టం
- ప్రపంచ సవాళ్ల మధ్య కూడా దేశ ఆర్థిక వ్యవస్థకు మోదీ స్థిరత్వం తెచ్చారని ప్రశంస
- మోదీ నాయకత్వంలోనే 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యమని ధీమా

**అమరావతి**

ప్రధానిగా నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుదీర్ఘ పాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాసం రాశారు. ప్రధాని పాలనను విశ్లేషిస్తూ "ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రికలో ఏడిటోరియల్ ఆర్టికల్ - మిగతా3లో



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం

- గురువారం పుణెలో శాంతియుత నిరసనలు
- అనంతరం లఖ్‌నవూ, అమృత్‌సర్, జైపూర్, బెంగళూరు నగరాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు
- జూన్ 20న దేశ రాజధానిలో మరోసారి ఆందోళన చేస్తాం
- కాక్రోచ్ జనతా పార్టీ వెల్లడి



## ఇంజినీరింగ్ డ్రాపౌట్- రూ. 4.63 కోట్ల విలువైన ఆస్తులు

- ఎమ్మెల్సీ స్థానానికి నీతీశ్ కుమారుడు నిశాంత్ నామినేషన్
- బిహార్‌లో శాసనమండలి ఎన్నికల నగారా
- పది స్థానాలకు జూన్ 18న పోలింగ్
- ఎన్‌డీఏ తరపున 9 మంది, ఆర్‌జేడీ తరపున ఒకరు నామినేషన్ దాఖలు

## ప్రధాని మోదీకి కేంద్ర కేబినెట్ స్టాండింగ్ ఒవేషన్



- దేశాన్ని ఎక్కువ రోజులు పాలించిన నేతకు అభినందనలు
- ప్రధాని మోదీని అభినందిస్తూ కేంద్ర కేబినెట్ తీర్మానం
- అధిక కాలం పనిచేసిన ప్రధానిగా నిలిచినందుకు అభినందనలు
- ప్రజాసేవ అనేది సుపరిపాలనకు అత్యంత పెద్ద పరీక్ష
- వినయం, అంకితభావం, కర్తవ్య నిష్ఠ అనేవి ప్రజల నమ్మకాన్ని సంపాదించడానికి అవసరమైన సద్గుణాలు

## భగ్గుమంటున్న పీఓకే, ప్రగతి పథంలో కశ్మీర్

- నియంత్రణ రేఖ వద్ద భిన్నమైన పరిస్థితులు
- పాక్ ఆక్రమిత కశ్మీర్ ఆందోళనలు, హింసాత్మక అల్లర్లు
- ప్రగతి పథంలో భారత్‌లోని జమ్ముకశ్మీర్



## కాంగ్రెస్‌లో తృణమూల్ కాంగ్రెస్ విలీనంపై చర్చలు!?




- కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనంపై వస్తున్న వార్తలు అర్థరహితం
- ఊహాగానాలకు బ్రేక్ వేసిన తృణమూల్ కాంగ్రెస్



## అమరావతికి కేంద్రప్రభుత్వ కీలక ప్రాజెక్టులు

- రూ.2,534 కోట్లతో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం
- సీపీడబ్ల్యూడీ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసిన కేంద్ర కేబినెట్
- కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ కోసం రూ.1,299.08 కోట్ల ప్రాజెక్టుకు ఆమోదం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రాజెక్టులు ప్రకటించింది. సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి సంబంధించి సీపీడబ్ల్యూడీ ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం - మిగతా3లో

# ఇక్కడి కార్మికులకు తొలి నుంచి అండగా నిలిచింది వైసీపీనే



- మానవత్వం చూపించాల్సిన చోట అమానవీయంగా ప్రవర్తిస్తారా?
- ఇప్పుడు కూటమి పాలనలో వాళ్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని
- వైఎస్సార్‌సీపీ హయాంలో కార్మికుల పరిస్థితి ఎలా ఉంది?.. కూటమి హయాంలో ఎలా ఉందో గమనించాలి.
- విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వైఎస్సార్‌సీపీ అడ్డుకుంది.
- కూటమి హయాంలో.. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పరిస్థితి దారుణంగా ఉంది
- నాలుగు నెలల జీతాలు బకాయిలు పెట్టారు. ఉద్యోగుల జీతాలకు ప్రొడక్షన్‌కు లింకు పెట్టారు.

**విశాఖపట్నం**

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కార్మికుల పరిస్థితిపై అందరూ ఆలోచించాల్సిన తరుణం వచ్చిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఇక్కడి కార్మికులకు తొలి నుంచి అండగా నిలిచింది వైఎస్సార్‌సీపీనేనని.. ఇప్పుడు కూటమి పాలనలో వాళ్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని అన్నారాయన. బుధవారం సెవెన్‌హిల్స్ ఆస్పత్రిలో విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రమాద బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. స్టీల్ ప్లాంట్ ప్రమాదం బాధాకరం. ప్రమాదంలో 9 మంది చనిపోయారు. గాయపడ్డ ఐదుగురిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. 95 శాతం కాలిన గాయాలతో ఒకరు చికిత్స పొందుతున్నారు అని ఆయన అన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో కార్మికుల పరిస్థితి ఎలా ఉంది?.. కూటమి హయాంలో ఎలా ఉందో గమనించాలి. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వైఎస్సార్‌సీపీ అడ్డుకుంది. ఈ విషయంలో గట్టిగా పోరాటం చేశాం. - మిగతా3లో




## భూగర్భ జలాలను పెంచేందుకు ఇస్రో ప్రాజెక్ట్

- రోడ్లపై నీళ్లు నిలవకుండా ప్లాన్?!
- భూగర్భ జలమట్టాల క్షీణతపై పెరుగుతున్న ఆందోళన
- గత ఐదేళ్లలో జిల్లాలో భూగర్భ జలమట్టం సగటున 1.5 నుంచి 2 మీటర్ల వరకు పడిపోయినట్లు అధ్యయనాలు
- రూ.50 లక్షల వ్యయంతో రీఛార్జ్ పిట్‌ల నిర్మాణం

## నేను హైదరాబాద్ రాకూడదని కొందరు నేతలు అన్నారు

- ఉత్తరాది, దక్షిణాది అనే భావన సరికాదన్న జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్
- ఉత్తరాది, దక్షిణాది అనే భావనలు పెరిగితే దేశానికి ప్రమాదకరమని వెల్లడి
- ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన పవన్



# పిఠాపురం ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి





**ఏలేరు ప్రాజెక్ట్ నీటి విడుదల ప్రక్రియను వేగవంతం చేయాలి**

**సూరంపేట రైల్వే గేట్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి**

**కాకినాడ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన జిల్లా జనసేన అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు**

**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి) స్టాఫ్ రిపోర్టర్** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం, జనసేన పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతూ కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు జనసేన నాయకులతో కలిసి కాకినాడ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ హరేంద్ర ప్రసాద్, ఐఏఎస్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ ప్రజల ప్రాథమిక అవసరాల పరిష్కారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పిఠాపురం నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి కొరత ఏర్పడకుండా ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ చేపట్టాలని కోరారు. ముఖ్యంగా ఏలేరు ప్రాజెక్టు నుంచి నీటి విడుదల ప్రక్రియను వేగవంతం చేసి, నియోజకవర్గంలోని చెరువులు, కాలువలు, తాగునీటి వనరులకు నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తక ముందే సమస్యలను గుర్తించి పరిష్కరించడం జనసేన పార్టీ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా గొల్లప్రోలు మండలంలోని సూరంపేట గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రైల్వే గేట్ సమస్యను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్య కారణంగా రైతులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికి శాశ్వత పరిష్కారం చూపితే వేలాది మంది రైతులకు ఉపశమనం కలుగుతుందని వివరించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం మాత్రమే కాకుండా వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం జనసేన పార్టీ బాధ్యతగా భావిస్తోందని తుమ్మల రామస్వామి( బాబు) స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం జనసేన పార్టీ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు పెంకే జగదీష్, మొగలి అప్పారావు,గొల్లప్రోలు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు మామిడాల సూరిబాబు, గొల్లప్రోలు మండల ప్రెసిడెంట్ జ్యోతుల శ్రీనివాస్, బావిరిశెట్టి రాంబాబు ,బస చిట్టి బాబు,పాలిశెట్టి తమ్మారావు తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతు మృతి దేహానికి నివాళులు అర్పించిన టిడిపి సీనియర్ నాయకులు ఉలిగయ్య,అడివప్ప గౌడ్





**కౌతాళం, జూన్ 10 ప్రజా జ్యోతి** కౌతాళం మండలంలోని వల్లూరు గ్రామంలో హనుమంతు మృతి చెందడం చాలా బాధాకరమని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఉలిగయ్య,తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమంతు మృతి చెందడంతో కుటుంబ సభ్యుడు కోల్పోనంత బాధగా ఉందని తెలిపారు. మృతి చెందిన హనుమంతు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు. అనంతరం పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. వీరు వెంట తెలుగు తమ్ముళ్లు,గ్రామస్తులు ఉన్నారు.

# పాతకొండిపల్లిలో వైభవంగా శ్రీ రామాలయ వార్షికోత్సవ వేడుకలు

## భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు

## పెద్ద ఎత్తున అన్నసంతర్పణ, భజన కార్యక్రమాలు





**ఎటపాక, జూన్ 10 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ ఎటపాక మండలం రాయణపేట పంచాయతీ పరిధిలోని పాతకొండిపల్లి గ్రామంలోని శ్రీ రామాలయ మూడవ వార్షికోత్సవ వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పుతూ నిర్వహించిన ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శ్రీ వాణి ట్రస్టు అందించిన రూ.10 లక్షల ఆర్థిక సహకారంతో, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2023 జూన్ 10న నిర్మితమైన ఈ ఆలయం నేటితో మూడేళ్లు పూర్తి చేసుకుంది. అప్పటి నుంచి గ్రామస్తుల సహకారంతో ఆలయ కార్యకలాపాలు కొనసాగుతుండగా, అర్చకులు కాటిపోయిన సారయ్య ప్రతిరోజూ స్వామివారికి నిత్యపూజలు నిర్వహిస్తున్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం ప్రత్యేక పూజలతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం శ్రీ సీతారామలక్ష్మణ స్వామివార్లకు పంచామృతాభిషేకాలు నిర్వహించి, నూతన వస్త్రాలు సమర్పించి విశేషంగా అలంకరించారు. భక్తుల గోత్రనా మాలతో ప్రత్యేక అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అం దజేశారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా మహిళా కన్వీనర్ సవలం పద్మావతి, చింతూరు డివిజన్ ధర్మ ప్రచాకులు కరి చిన్న శ్రీనివాసరావు, ఎటపాక మండల కమిటీ సహ కన్వీనర్ విశ్వక వెంకటేశ్వర్లు, మండల మహిళా కన్వీనర్ గంధం జయమ్మ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొని భజన కార్యక్రమాలు నిర్వహించగా, భక్తి గీతాలతో గ్రామమంతా మార్మోగింది. వేడుకలు విజయవంతం కావడానికి ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# చముగిసిన వేసవి కంప్యూటర్ శిక్షణ తరగతులుచ



**గుంతకల్లు జూన్ 10 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ లో వేసవి కాలం సెలవు ల్లో శిక్షణ పొందిన 70 మంది విద్యార్థులకు శస్త్ర జూనియర్ కళాశాలలో థియరీ పరీక్షలు నిర్వహించినట్లు సంస్థ డైరెక్టర్ టి.జయన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష పత్రాల ను కళాశాల కరస్పాండెంట్ బి.శేఖర్ మరియు గుత్తి బ్రాంచి డైరెక్టర్ అరుణ్ కుమార్ విడుదల చేశారు. ఈ పరీక్ష లను గుత్తి బ్రాంచి డైరెక్టర్ అరుణ్ కుమార్ పర్య వేక్షణలో సజావుగా జరిగాయి. పరీక్షలు అనంతపురం సంస్థ డైరెక్టర్ జయన్న మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రతీ విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి మారుతున్న టెక్నాలజీ పరంగా ప్రతీ ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానా న్ని అలవరుచుకొని నూతన నైపుణ్యాలను పెంపొందించు కోవడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలని తెలిపారు.శస్త్ర కళాశాల ప్రిన్సిపాల్ రమణ మాట్లాడు తూ గత ఇరవై సంవత్సరాలు గా గుంతకల్లు పట్టణంలో సంస్థ డైరెక్టర్ జయన్న అనేక మంది పేద విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ను అందిస్తూనే అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నందుకు అభినందనలు తెలిపారు. అదేవిదంగా వేసవి కాలం శిక్షణ తదనంతరం డిగ్రీ, డిప్లొమా, బిటెక్ విద్యార్థులకు మరియు నిరుద్యోగులకు కంప్యూటర్ శిక్షణ ను కొనసాగిస్తూ వారిని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయించడం జరుగుతున్న దని గత ఇరవై సంవత్సరాలు గా ఎంతోమంది నిరుద్యోగులు శిక్షణ పొంది వివిధ రంగాలలో స్థిర పడినట్లు జయన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సినిమా హీరో నందమురి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు

**నంద్యాల:జూన్=10**




**ప్రజాజ్యోతి** ప్రముఖ సినిమా హీరో, మరియు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నందమూరి తారక రామారావు గారి పుత్రుడు, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల నాలుగో సారి ముఖ్యమం త్రిగా పనిచేస్తున్న గౌరవ నీయులు పెద్దలు , నారా చంద్రబాబు నాయుడు గారు భార్య తమ్ముడు, ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ గారి కి సుయన పిల్లనిచ్చిన మామ, ప్రస్తుతం అనంతపురం జిల్లా హిందూపురం నియో జకవర్గం శాసన సభ్యులు అయినటువంటి యువరత్న నరసింహ, నందమూరి బాలకృష్ణ గారి జయంతి సందర్భంగా, ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజే సుకుంటున్నట్లు నం ద్యాల జిల్లా విజిలెన్స్ అండ్ కమిటీ సభ్యులు మరియు, బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామ నివాసి అయినటువంటి భోధనం. బాల నాగన్న తెలిపారు. ఈ సందర్భంగా బాలనాగన్న మాట్లాడుతూ ఆయన సినీ రంగ జీవితంలో తో పాటు రాజకీయరంగంలో, సేవారంగంలో ఆయన చేస్తున్న కృషి ఎంతో అద్భుతమని అటువంటి బాలకృష్ణ గారు ఈరోజు తన పుట్టినరోజు జరుపుకోవడం చాలా శుభ పరిణామం అని ఆయన కొనియాడారు. రానున్న రోజుల్లో ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# తాహసిల్దార్ కి సన్మానం చేసిన కౌతాళం వైసిపి నాయకులు



**కౌతాళం, జూన్ 10 ప్రజా జ్యోతి** పదోన్నత పొంది కౌతాళం తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన రజనీకాంత్ రెడ్డికి హృదయపూర్వక హార్థిక శుభాకాంక్షలు తెలిపిన కౌతాళం వైఎస్ఆర్సిపి నాయకులు రెవెన్యూ శాఖలో నీబద్ధతతో ప్రజలకు మరింత సేవ చేయాలని మీ ఉద్యోగ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని. మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల అధ్యక్షుడు దేశాయిప్రహ్లాద ఆచారి,కో ఆప్షన్ మెంబర్ మాబుసాబు, పిఏ వెంకటరామిరెడ్డి, గురురాజ రెడ్డి,మాజి సర్పంచులు అవతారం,పాల్ దినకర్,ఉపసర్పంచ్ సక్రి తిక్కయ్య, మరియు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం పర్యటనలో వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ కు పంచాయతీ ఉద్యోగుల వినతి





**- సేవా ,పదోన్నతి,సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వినతి**

**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పంచాయతీ అభివృద్ధి అధికారుల సేవా, పదోన్నతి, వేతన సంబంధిత సమస్యలను వివరించారు.ముఖ్యంగా జీ.ఓ ఎం.ఎస్ నెం 60 అమలు ,పి.డి .ఓ వేతన వ్యత్యాసాల సవరణ ,సీనియారిటీ ఆధారంగా పదోన్నతుల ఖాళీ పోస్టుల భర్తీ, రూర్బన్ పి.డి.ఓ ల హోదా సమస్యలు,ఏపి.పి.ఎస్.సి ద్వారా నియామకాలు , ఉద్యోగులకు కల్పించాల్సిన పరిపాలనా సౌకర్యాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి వహించి చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సంక్షేమం పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి అవసరమైన చర్యలపై ప్రభుత్వం తో చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి పుసులూరి నరేంద్ర (ఖమ్మం జిల్లా)పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి (కర్నూలు జిల్లా )ఉపాధ్యక్షులు అనేపు రామకృష్ణ నాయుడు (శ్రీకాకుళం జిల్లా ),ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు,వై.వినోద్ రాజు (విశాఖ జిల్లా),కొత్తపు ముని రెడ్డి (కడప జిల్లా),తెలంగాణ పంచాయితీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు పుస్కూరు అశోక్ రావు,,చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్కా ధనుంజయ యాదవ్ పంచాయితీ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షులు మెట్ట అమర్నాథ్, ప్రధాన కార్యదర్శి గొండు తిరుమలరావు, సహాధ్యక్షులు ఎర్నేన జ్యోతి శ్రీనివాస్ మరియు ఇతర పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు దుక్క చత్రపతి రెడ్డి స్మారకార్థం ఉపాధి హామీ కూలీలకు వాటర్ బాటిల్స్, అన్నదాన కార్యక్రమం







**మెలియాపుట్టి (ప్రతినిధి): పి రవికుమార్ రెడ్డి ప్రజా జ్యోతి జూన్ 10 :** కీర్తిశేషులు దుక్క చత్రపతి రెడ్డి గారి స్మారకార్థం మెలియాపుట్టి మండల కేంద్రంలోని ప్రైవేట్ కళ్యాణ మండపంలో ఈరోజు ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న సుమారు 300 మంది వేతన దారులకు సేవా కార్యక్రమం నిర్వహించారు. చత్రపతి రెడ్డి గారి కుమారుడు దుక్క నరసింహారెడ్డి శిబాబురి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వడదెబ్బ నుండి రక్షణ కోసం పనికి వెళ్లేటప్పుడు త్రాగునీరు తీసుకెళ్లేందుకు వీలుగా ప్రతి కూలీకి నాణ్యమైన వాటర్ బాటిల్‌ను అందజేశారు. అదేవిధంగా ఎండలో శ్రమించే కూలీలకు రుచికరమైన భోజనాలను ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దుక్క నరసింహారెడ్డి శిబాబురి మాట్లాడుతూ, "నాన్నగారు పేదల సంక్షేమం కోసం, రైతు కూలీల బాగోగుల కోసం జీవితాంతం కృషి చేశారు. వారి ఆశయాలకు అనుగుణంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొని దుక్క చత్రపతి రెడ్డి గారికి నివాళులర్పించారు.

# గొల్లప్రోలు యాప్ ద్వారానే పంటలకు ఎరువుల పంపిణీ

## --మండల వ్యవసాయ అధికారి కె.వి.వి సత్యనారాయణ

## వ్యవసాయఅధికారులతో సమావేశం





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండలంలోని రైతులందరికీ సార్వ (ఖరీఫ్) సీజన్‌కు గాను ఇకపై యాప్ ద్వారానే ఎరువులు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన ఒక సమావేశంలో ఆయన వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి ఈ వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని వరి, ప్రత్తి, పామాయిల్, మామిడి, జీడిమామిడి, మల్బరీ మరియు ఇతర పంటలు పండించే రైతులందరికీ 'నేషనల్ ఫెర్టిలైజర్ ఫ్రేమ్ వర్క్ యాప్' ద్వారా ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ నూతన విధానం జూన్ 11 (గురువారం) నుండి అమలులోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.

**రిజిస్ట్రేషన్ తప్పనిసరి**

రైతులు వెంటనే తమకు దగ్గరలోని 'రైతు సేవా కేంద్రం' (రాస్క్) నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత లభించే 'యూనిక్ నెంబర్' (యూనిక్యూ నెంబర్ ) మరియు కార్డు ఆధారంగానే ఫెర్టిలైజర్ అప్లికేషన్ యాప్ ద్వారా ఎరువుల విక్రయం జరుగుతుందని తెలిపారు. మండలంలో ఉన్న అన్ని రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాలు (సొసైటీలు), మరియు ప్రైవేట్ డీలర్లు అందరూ ఈ యాప్ పరిధిలోకి వస్తారని, దీని ద్వారానే ఎరువులు విక్రయించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కావున రైతు సోదరులందరూ ఆలస్యం చేయకుండా రైతు సేవా కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకుని కార్డు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏవోస్ ) వి. సంధ్య, జి. శైలజ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మహానంది మండలంలో ఆగని ఎర్రమట్టి తవ్వకాలు..

చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు..



**నంద్యాల:జూన్=10 ప్రజాజ్యోతి** మండలంలోని గోపవరం చెరువు సమీపంలోని వ్యవసాయ భూమి నుండి అక్రమంగా ఎర్రమట్టి రవాణా ఎత్తేచగా కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారులు మాత్రం మాకేమీ తెలియదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. వ్యవసాయ కళాశాల సమీపంలోని కాశిరెడ్డి నాయన పిల్ల కాలువ గుండా వ్యవసాయ రైతులు తమ మాసూలు తరలించుకోవడానికి ఇబ్బందికరంగా మారుతుందని, టిప్పర్లు తిరగడం వలన వర్షాకాలం కావడంతో గుంతలుగా ఏర్పడి తమ పండించిన పంటను బయటకు చేర్చుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎర్రమట్టి తవ్వకాలు, తరలింపులను నిలుపుదల చేయాలని గ్రామస్తులు రైతులు కోరుతున్నారు.

# అనంతపురం జిల్లా గుత్తి పట్టణ ఎస్సై ఫ్రెండ్లీ పోలీస్ అని నిరూపించాడు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** మంచితనానికి మారుపేరుగా నిలిచిన మన గుత్తిలిఎస్సై సురేష్ బాబులిప్రజలతో అన్ని విధాలుగా సమాధానాలు ఇస్తూ అందరికీ న్యాయం. సమానంగా న్యాయం చేస్తున్న మన మనసున్న మహారాజు గుత్తి ఎస్సై కి వందనాలు ప్రజలు ఎంతో సంతోషంతో వ్యక్తం చేస్తు న్నారు. ఆయన ఎస్సైగా పదోన్నతి తీసుకున్న వెంటనే ఆయన ఎంతో మంది శాంతిభద్రతల గురించి అవగాహన తెలి యప రుస్తూ ఎటువంటి కార్యకలాపా లకు పడ కుండా ప్రజల్లో అవగాహన తెలి యజే స్తున్న.గుత్తి పట్టణం లో పోలీస్ స్టేషన్లో ఎంతో మందికి. సమానమైన న్యాయబ ద్ధంగా అందరికీ చట్టం ఒకటే అనే విధంగా సమాన న్యాయం చేస్తున్నాడు ఆయన ఎంతో గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషిగా ప్రజల్లో మెప్పు పొం దాడు. ఆయన ఎన్నో అవార్డులు పొంది పై ప్రమోషన్లకు వెళ్లాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను ఎన్నో విజయాలను సాధించాలని కోరుకుంటున్నారు ప్రజలు. ఫ్రెండ్లీ పోలీస్ అని అర్థం తెలిపిన గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనసున్న మహారాజు మన గుత్తి పోలీస్ స్టేషన్లిఎస్సై.సురేష్ బాబులి ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు.

# S. V. యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించిన చాగలమర్రి యువకుడు ఖాజి షేక్షావలి.......






**చాగలమర్రి , జూన్10( ప్రజాజ్యోతి న్యూస్) ;** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహించిన 63వ వార్షిక స్నాతకోత్సవంలో నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన ఖాజీ షైక్షావలి విశిష్ట ప్రతిభ కనబరిచి రెండు ప్రతిష్టాత్మక స్వర్ణ పతకాలను అందుకుని అరుదైన ఘనత సాధించారు. 2020 విద్యా సంవత్సరానికి సంబంధించిన మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ (ఎం.ఎల్.ఐ.ఎస్.సి) కోర్సులో ప్రథమ ర్యాంక్ సాధించినందుకు విశ్వవిద్యాలయం ఆయనకు ప్రొఫెసర్ నర్రావుల గురుస్వామి నాయుడు గోల్డ్ మెడల్ మరియు కాణిపాకపట్నం రాఘవ రెడ్డి గోల్డ్ మెడల్లను ప్రదానం చేసింది. బుధవారం తిరుపతిలోని శ్రీనివాస ఆడిటోరియంలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్, విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టాటా నరసింహారావు సమక్షంలో ఈ పురస్కారాలను అందజేశారు. ఖాజీ షైక్షావలి గతంలో కూడా విద్యా రంగంలో ప్రతిభ కనబరిచి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎంఎల్ఐఎస్సీ చదువుతున్న సమయంలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు.గోల్డ్ మెడల్ సాధించడంలో చాగలమర్రి పట్టణ వాసులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చోడవరంలో టీడీపీ శ్రేణుల ఘన సమూహం!




**మౌలిక వసతుల సాధనే ధ్యేయంగా సుదీర్ఘ చర్చలు**

**కార్యకర్తల్లో జోష్.. ప్రజాసమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళిక**

**ఎటపాక, జూన్ 10 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం చోడవరం గ్రామంలో బుధవారం తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. స్థానిక పీఏసీఎస్ చైర్మన్ మాచినేని రాజేష్ నివాసంలో జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి, అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ల మంజూరు తదితర అంశాలపై నాయకులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలను సమగ్రంగా సేకరించి స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో అవసరమైన నిధులు మంజూరు చేయించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ మాచినేని రాజేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ వల్లభనేని చందు, అన్నవరం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గోడెటి భగవత్ కుమారి, మాజీ జెడ్పీటీసీ గోడెటి రవికుమార్ పాల్గొన్నారు. అలాగే నల్లజాల మధు, కణితి మధు, ఏలూరు వెంకటేశ్వరరావు, ముత్యం సురేష్, దుద్దుకూరి నవీన్, ఎటపాక యూనిట్ ఇన్‌చార్జ్ నవీన్, నందిగం యూనిట్ ఇన్‌చార్జ్ చారి, ఏపూరి కేశవరావు, కరి శంకర్, కరి పాపారావు, కరి సత్యనారాయణ, మాచినేని శ్రీనివాసరావు, గణేశుల నరేష్, బండారుపల్లి నరేష్, మాచినేని రాజీవ్, పేరాల మోహన్‌రావు, ఏలూరి రవీంద్రనాథ్ ఠాగూర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశం విజయవంతంగా ముగిసింది.

# తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆదేశానుసారం!...

**వి.ఆర్.పురం,జూన్10(ప్రజాజ్యోతి ప్రతినిధి)** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు,ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.టీ,శాఖడవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్,ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ గారి ఆదేశాలు, మరియు రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి,ఆదేశాల మేరకు ప్రతినెల రెండో బుధవారం మండల ముఖ్య నాయకుల,కార్యకర్తల,సమావేశం. మండల ప్రధాన కార్యదర్శి పాయం రామారావు,అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా పాయం రామారావు, మాట్లాడుతూ,మొదటి బుధవారం, యూనిట్లువారీగా జరిగిన సమావేశాల్లో పలురకాల సమస్యలపై రెండవ,బుధవారంమండల సమావేశంలో తెలియపరచడం. జరిగిందన్నారు.కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ వెన్నంటూ ఉంటూ అండగా ఉంటుందని తెలియపరచడం జరిగిందని పేర్కొన్నారు.అలానే పోలవరం నిర్వాసితుల సమస్యలపై మాట్లాడటం జరిగిందని చెప్పారు. పెద్దమట్టపల్లి"టూ" నర్సింగపేట ఆర్"అండ్"బి,రోడ్డు నిర్మాణం కొరకై మాట్లాడటం జరిగిందని,చెప్పారు. మండల కేంద్రంలో రైతుల కు సకాలంలో ఎరువులు, విత్త నాలు, పంపిణీ గురించి మాట్లాడడం జరిగిందని,తెలిపారు.జూలై, ఆగస్టు,నెలలో వచ్చేవరదల గురించి ముందస్తుచర్యలు గురించి మాట్లాడటం జరిగిందని వివరించారు.ఈకార్యక్రమంలో1 యూనిట్ ఇన్చార్జ్, బోర్ర నరసింహారావు,2.యూనిట్ ఇంచార్జ్ ముత్యాల చంద్రశేఖర్, 3. యూనిట్ ఇంచార్జ్ సవలంరాజేంద్రప్రసాద్,4.యూనిట్ ఇంచార్జ్ బీరక సూర్య ప్రకాష్ రావు,మరియు.మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు,సీనియర్ నాయకులు కోట్ల బాలయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు కోట్ల శ్రీనివాస్,వడ్డిగూడెం ఆలయ కమిటీ చైర్మన్ బోర్ర ఆదినారాయణ,బూత్ ఇన్చార్జ్ రేపు సింహాచలం,ఐ.టి.డి.పి,కన్వీనర్ ఆకోజు భాగ్యలక్ష్మి,హైస్కూల్ చైర్మన్ ముత్యాల శంకరరావు,తెలుగుదేశం పార్టీ, ఎమ్మార్పీఎస్ నాయకులు మోదుగు వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు బోర్ర సూరి,అప్పాజీ బూత్ కన్వీనర్ ఆకోజ్ రంగాచారి, తదితరులు రెండవ బుధవారం సమావేశానికి హాజరు కావడం జరిగిందని ఆయన తెలిపారు.



# చేబ్రోలు హైస్కూల్లో అంగన్‌వాడీ కార్యకర్తలకు 'నవచేతన యాప్'పై శిక్షణ కార్యక్రమం





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు (ప్రజా జ్యోతి)** పిల్లల్లో వచ్చే ఎదుగుదల లోపాలను ముందస్తుగా గుర్తించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడానికి సాంకేతికత ఎంతగానో దోహదపడుతుందని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి (సీడీపీఓ) ఎం. శ్రీకళ పేర్కొన్నారు. బుధవారం గొల్లప్రోలు మండలం చేబ్రోలు హైస్కూల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. 'నవచేతన ఏ.ఐ,ఎనేబుల్డ్ ఈసీడీ స్క్రీనింగ్ యాప్' పనితీరు, వినియోగంపై ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి శ్రీకళ మాట్లాడుతూ, 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లల్లో వచ్చే అభివృద్ధి జాప్యాలను (ఎదుగుదల లోపాలను) ప్రాథమిక దశలోనే గుర్తించడం ఎంతో కీలకమన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు గృహ సందర్శనల ద్వారా ప్రతి బిడ్డకు దాదాపు 20 నిమిషాల పాటు ఈ యాప్ సహాయంతో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. లోపాలను ముందుగానే గుర్తించి, తల్లిదండ్రులకు మరియు కుటుంబ సభ్యులకు ఈ 'నవచేతన యాప్' ద్వారానే తగిన సలహాలు, అవగాహన కల్పిస్తారని వివరించారు.

**పాల్గొన్న వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు**

ఈ శిక్షణా కార్యక్రమంలో చేబ్రోలు వైద్యాధికారి డాక్టర్ నిఖిల్ పాల్గొని, ఆర్.బి.ఎస్.కె (రబీస్క్) పథకం ద్వారా పిల్లల్లో వచ్చే వివిధ రకాల వ్యాధులు, వాటి నివారణోపాయాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్స్‌గా శిక్షణ పొందిన సూపర్‌వైజర్లు లలిత నిర్మల, ప్రభావతి, సత్యనారాయణమ్మ, దేవకుమారి, మానసాదేవిలు అంగన్‌వాడీ కార్యకర్తలకు యాప్ వినియోగంపై పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టెన్నిస్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ కు చాగలమర్రి యువకుడు అర్షద్ పఠాన్ ఎంపిక........

టెన్నిస్ క్రికెట్ లీగ్ కు ఎంపికైన అర్షద్.......






**చాగలమర్రి , జూన్ 10( ప్రజాజ్యోతి న్యూస్) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణానికి చెందిన అర్షద్ పఠాన్ అనే యువకుడు ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలకు ఎంపికయ్యాడు. ఐపీఎల్ తరహాలో టెన్నిస్ క్రికెట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జట్ల ఎంపిక చేపట్టింది. ఈ ఎంపికలో చాగలమర్రికి చెందిన యువకుడిని కాకినాడ రాయల్ చాలెంజర్స్ రూ.15వేలకు వేలంపాటలో దక్కించుకుంది. చాగలమర్రి పట్టణంలోని పెద్దమకానం వీధికి చెందిన జహంగిర్ బాష, షాహినూరీ దంపతులకు ముగ్గురు సంతానం. రెండవ సంతానమైన అర్షద్ ప్రస్తుతం కడప జిల్లా కమలాపురంలో డిగ్రీ బీకాం(కంప్యూటర్స్) ద్వితీయ సంవత్సరం అభ్యసిస్తున్నాడు. చిన్నతనం నుంచి క్రికెట్ మీదున్న ప్రేమ, ఆసక్తి అతడిని ఇలా ఎంపికయ్యేలా చేసింది. ఎక్కడ క్రికెట్ పోటీలు జరిగినా ఆడేవాడు. అలాగే ప్రీమియర్ లీగ్ పోటీలల్లో కూడా పాల్గొని నేడు కాకినాడ రాయల్ చాలెంజర్స్ జట్టుకు ఎంపికయ్యాడు. చాగలమర్రి యువకుడి ఎంపిక పట్ల పలువురు గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

# కూనవరం బస్ స్టేషన్‌కు రూ.4.77 లక్షల సీసీ రోడ్డు మంజూరు

ప్రయాణికుల సౌకర్యార్థం త్వరలో నిర్మాణ పనులు

హర్షం వ్యక్తం చేసిన టీడీపీ నాయకులు




**కూనవరం, జూన్ 10 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) ఆధ్వర్యంలో కూనవరం బస్ స్టేషన్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం రూ. 4.77 లక్షల అంచనా వ్యయంతో సిమెంట్ కాంక్రీట్ (సీసీ) రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ విషయాన్ని గోకవరం డిపో మేనేజర్ అధికారికంగా వెల్లడించారు. నిధుల మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం కూనవరం బస్ స్టేషన్ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కూనవరం మండల అధ్యక్షుడు యాడవల్లి భాస్కర్‌రావు, సొసైటీ చైర్మన్ తోటకూర వెంకన్న, క్లస్టర్ ఇన్‌చార్జి మోసం రాము, మండల ఉపాధ్యక్షుడు చెలికాని ఉమా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బస్ స్టేషన్ ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కలగడంతో పాటు బస్సుల రాకపోకలు కూడా సులభతరం అవుతాయని తెలిపారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు, బూత్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్‌చార్జీలు, గ్రామ శాఖ నాయకులు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా పత్తిపాడు నియోజవర్గం



**ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** అన్నవరం గ్రామంలో మురళిరాజు పర్యటన లికొండే లక్ష్మి అల్లుడు లివీరబాబు గారిని మురళిరాజు శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో లిఎంపీటీసీ కొండే లక్ష్మి అల్లుడు లివీరబాబు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారని తెలిసి వారిని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చిన అండగా ఉంటానని భరోసా కల్పించిన లిప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఙ నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఙ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్ ,ఎంపీటీసీ దడాల సతీష్ ,ఎంపీటీసీ 1కాశీడే సతీష్ ,గోనగాల అజయ్ ,పలివెల కొండలరావు ,పలివెల ఈశ్వరరావు ,గంపల సత్తిబాబు,కొల్లు చిన్న ,గుల్ల ఆనంద్ ,గంపల జయ గంగరాజు ,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గొల్లపూడి పి.ఏ.సీఎస్ సభ్యులకు రూ.25 లక్షల డివిడెంట్లు.





**రైతులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**

**జి.కొండూరు :(జూన్ 10,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యులకు రూ.25,00,814ల డివిడెంట్లు మంజూరయ్యాయి. బుధవారం గొల్లపూడి పి.ఏ.సీఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు రైతులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ సహకార సంఘాలు లాభాల్లో నడవడం హర్షణీయమన్నారు. రైతులకు డివిడెంట్లు ఇవ్వడం ద్వారా సహకార స్ఫూర్తి పెరుగుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి, వ్యవసాయాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. పి.ఏ.సీఎస్‌లను బలోపేతం చేసి రైతులకు మరిన్ని సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు వడ్డీలేని రుణాలు, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు అందజేస్తున్నామని వివరించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకార సంఘాలు వెన్నెముక లాంటివని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు. సకాలంలో రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించిన రైతులను ఎమ్మెల్యే అభినందించారు. పి.ఏ.సీఎస్ ద్వారా ధాన్యం కొనుగోలు, ఎరువుల విక్రయాలు పారదర్శకంగా జరుగుతున్నాయని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు, (గాంధీ) , పి.ఏ.సీఎస్ అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# "ప్రతి నీటి బొట్టును ఒడిసి పడదాం."




**- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు...**

**పినపాకలో 'జలధార-జలహారతి' కార్యక్రమం ప్రారంభం.**

**సప్లయి ఛానెల్ పూడికతీత పనులకు శ్రీకారం.**

**జిల్లాలోనే స్ఫూర్తిదాయకం: కలెక్టర్ లక్ష్మీశ.**

**జి.కొండూరు :(జూన్ 10,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** "ప్రతి నీటి బొట్టు అమూల్యం...నీటిని ఒడిసి పట్టి జలధారను కాపాడుతూ, జలహారతితో జలమాతకు వందనం చేద్దాం" అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. జి.కొండూరు మండలం పినపాక గ్రామంలో 'జలధార-జలహారతి' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు , జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ బుధవారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం పినపాక సప్లయి ఛానెల్ పూడికతీత అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టి శ్రీకారం చుట్టారు. తొలుత గ్రామంలో అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ పులివాగు నుంచి పినపాక గంగాదేవి చెరువు వరకు ఉన్న సప్లయి ఛానెల్ ను 1100 మీటర్ల పొడవునా పూడిక తీయనున్నట్లు వెల్లడించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలతో పూడికతీత పనులు సాధ్యం కాని చోట రైతుల భాగస్వామ్యంతో యంత్రాలు పెట్టి పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. నీరు జీవనాధారం, జలధార ప్రకృతికి వరమని అభివర్ణించారు. 'జలహారతి జల సంరక్షణకు మన సంకల్పం' కావాలని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. జలమే జీవం, జల సంరక్షణే ధర్మం అని, ఇది ప్రతి పౌరుని బాధ్యత అని గుర్తుచేశారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచుకోవాలని రైతులకు సూచించారు. పినపాక సప్లయి ఛానెల్‌లో పేరుకుపోయిన పూడిక తొలగిస్తే ఆయకట్టుకు సాగునీరు పుష్కలంగా అందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం నీటి పారుదల ప్రాజెక్టులు, చెరువులు, కాలువల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని వివరించారు. నదుల అనుసంధానంతో రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని సంరక్షించాలని కోరారు. జల వనరులను కలుషితం చేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పూడికతీత పనులను నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో జలధార కార్యక్రమాన్ని ప్రతి నెలా నిర్వహిస్తామని గ్రామస్తులు తీర్మానించారు. నీటి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసేలా అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు.

**జిల్లాలోనే స్ఫూర్తిదాయకం: కలెక్టర్ లక్ష్మీశ.**

పినపాకలో రైతుల భాగస్వామ్యంతో కాల్వ అభివృద్ధి పనులు చేపట్టడం జిల్లాలోనే తొలిసారి అని కలెక్టర్ లక్ష్మీశ ఐఏఎస్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు దీనికి చేయూతనిచ్చారని అన్నారు. ఈ పనులు పూర్తయితే చెరువుకు సులభంగా వర్షపు నీటి సరఫరా జరిగి చెరువు సాగు జలాలతో నిండుతుందని, రైతులకు సాగునీటి అవసరాలు తీరుతాయని పేర్కొన్నారు. భూగర్భ జలాలు కూడా పెరుగుతాయన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు జిల్లాలోనే స్ఫూర్తి దాయకంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ ను పార్టీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

## - మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు.

## గొల్లపూడిలో టీడీపీ మండల సమావేశం.




**జి.కొండూరు :(జూన్ 10,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం విజయవాడ రూరల్ తెలుగుదేశం మండల పార్టీ సమావేశం జరిగింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్)పై నిర్వహించిన అవగాహన సమావేశంలో మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రతి బూత్‌లో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు పరిశీలించాలని బీఎల్‌ఏ-2లకు సూచించారు. 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లను నమోదు చేయించి, మరణించిన, వలస వెళ్లిన వారి పేర్లు తొలగించాలన్నారు. దొంగ ఓట్లు, తప్పుడు నమోదులు లేకుండా పారదర్శక ఓటర్ల జాబితా రూపొందించాలని కోరారు. బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు సమన్వయంతో పనిచేసి ఎస్.ఐ.ఆర్ 100% పూర్తి చేయాలన్నారు. బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటేనే ఎన్నికల్లో విజయం సులువుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. మండలంలోని అభివృద్ధి, సంక్షేమ పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ, ఫారం-6, 7, 8ల వినియోగంపై వివరించారు. అనంతరం మండలంలో పార్టీ బలోపేతంపై నాయకులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం



**ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి నిత్య అన్నదాన పథకమునకు యాతపాలెశీ గ్రామానికి చెందిన జి చిన్నారావు శ్రీమతి అన్నపూర్ణ 1,00,516 రూపాయలు విరాళమును అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు గారికి అందజేసినారు వీరు వారి వివాహ వార్షికోత్సవ సందర్భంగా జూన్ 10 న అన్నదానము చేయమని కోరి ఉన్నారు అదేవిధంగా ఉయ్యూరు వాస్తవ్యులు ఎస్ శివరామకృష్ణ శ్రీమతి మాధవి 1,01,116 రూపాయలు విరాళంగా అందజేసి జూన్ 19న అన్నదానం చేయమని కోరి ఉన్నారు. దాతలకు స్వామివారి ప్రసాదం-బాజూ శ్రీనివాసరావు గారు అందజేసినారు.

# గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయిస్తే కఠినమైన చర్యలు తప్పవు: ఒకటవ పట్టణ సిఐ మనోహర్

**ఇరానీ కాలనీ మరియు షికారీ కాలనీ ప్రాంతాలలో డాగ్ స్క్వాడ్ తో ఆకస్మిక తనిఖీలు**



**గుంతకల్లు జూన్ 10 (ప్రజా జ్యోతి):** గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయిస్తే కఠినమైన చర్యలు తప్పవని గుంతకల్లు ఒకటవ పట్టణ సిఐ మనోహర్ అన్నారు. గంజాయి అక్రమ రవాణా మరియు అమ్మకాలు అరికట్టడానికి బుధవారం పట్టణంలోని ఇరానీ కాలనీ మరియు షికారీ కాలనీ ప్రాంతాల్లో గుంతకల్లు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ బి. మనోహర్ ఆధ్వర్యం లో అనంతపురం డాగ్ స్క్వాడ్ మరియు పోలీసు సిబ్బంది సమక్షంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ బి. మనోహర్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణ ప్రాంతాల్లో గంజాయి సరఫరా, విక్రయా లు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని తెలిపారు. గుంతకల్లు పట్టణ పరిధిలో ఎక్కడైనా గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులు లేదా వారి కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన పక్షంలో వెంటనే గుంతకల్లు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు లేదా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# టిడిపి పార్టీలో చేరిన వైసీపీ కార్యకర్త



**గుంతకల్లు జూన్ 10 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలానికి నల్లదాసరిపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త సాంబశివారెడ్డి తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గుంతకల్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుంతకల్లు మండల టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి సాంబశివారెడ్డి కి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామన్న చౌదరి, మల్లికార్జున, రామలింగారెడ్డి, యుగంధర్, మైనాపురం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారి గుడి ఉత్తరభాగాన ఉన్న కాలువ లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు





**తొలగించని అధికారులు మరియు మఠం యాజమాన్యం**

**బ్రహ్మంగారిమఠం -ప్రజా జ్యోతి జూన్ 10** మండల కేంద్రంలోని స్వామివారి ఉత్తర దిశలో ఉన్న డ్రైనేజీ కాలువను పరిశీలించి అందులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు మురికి కూపాన్ని వీలైనంత త్వరగా శుభ్రపరచాలని భక్తులు కోరుతున్నారు. ఆ డ్రైనేజీ కాలువ సమీపానికి వచ్చిన భక్తులకు దుర్వాసన వ్యాపిస్తున్నాడముతో భక్తులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అధికారులు నిరంతర పర్యవేక్షణతో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు చేపట్టాలని భక్తులు సూచిస్తున్నారు. భక్తులకు స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిశుభ్రత నిర్వహణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత మరియు ప్రజారోగ్య సంరక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలంటున్న భక్తులు మరియు స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# మండల స్థాయి ఎస్ ఐ ఆర్ సమావేశం



**హొలహర్వి జూన్ 10 ప్రజా జ్యోతి:-** హొలహర్వి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వినర్ అసుండి శ్రీధర్ అధ్యక్షతన బుధవారం. (ఎస్ ఐ ఆర్) పై మండల స్థాయి శిక్షణ తరగతులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని అన్నారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ప్రత్యేక సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఎన్నికలు పారదర్శకంగా ,నిష్పక్షపాతంగా జరగాలంటే ఓటర్ల జాబితా కచ్చితంగా ఉండడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు అభివృద్ధి , సంక్షేమం అంటే తెలుగుదేశం పార్టీకి రెండు కళ్ళు అని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో మండల క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్ రెడ్డి, చింతకుంట సొసైటీ చైర్మన్ మోకా ప్రకాష్, గ్రామ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు బూత్, కన్వీనర్ లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్లు ,వివిధ హోదాలో ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# డిసిసి బ్యాంక్ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 10 (ప్రజా జ్యోతి)** బద్వేలు పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి నట వారసుడు, బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి కేక్ కట్ చేసి, నందమూరి అభిమానులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేస్తూ బాలకృష్ణ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ గారు మాట్లాడుతూ, బాలకృష్ణ గారు కేవలం నటుడిగానే కాకుండా సేవా దృక్పథంతో బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తూ సమాజానికి సేవ చేస్తున్న మహనీయులని కొనియాడారు. ఐదు దశాబ్దాలకు పైగా విశిష్టమైన నటనతో తెలుగు సినీ రంగాన్ని అలరించిన ఆయన, భవిష్యత్తులో మరెన్నో విజయవంతమైన చిత్రాలు చేయాలని ఆకాంక్షించారు. అలాగే నిర్మాణంలో ఉన్న చీదీఖ-111 చిత్రం ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ బద్వేలు నియోజకవర్గం ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని బాలకృష్ణ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రాజకీయాల్లో..... దామవరపు సేవలు ప్రశంసనీయం






**నివాళులర్పించిన రాజకీయ ప్రముఖులు.**

**ముత్తుకూరు, జూన్ 10 (ప్రజా జ్యోతి)** రాజకీయాల్లో దామవరపు రామచంద్రారెడ్డి సేవలు ప్రశంసనీయమని టిడిపి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ల నాయకులు ప్రశంసించారు. ఇటీవల దామవరపు మృతి చెందగా బుధవారం మండలంలోని ఈదులవారిపాలెం గ్రామంలో ఆయన కుటుంబ సభ్యులు ఉత్తర క్రియలు కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు రాజకీయ ప్రముఖులు ఈ కార్యక్రమానికి విచ్చేసి దామవరపు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి విచారంవ్యక్తం చేశారు. రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు తో పాటు పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఆయన కుమారులు దామరపు ఉమామహేశ్వర్ రెడ్డి, దామవరపు శ్రీధర్ రెడ్డిలను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనేక రాజకీయ పార్టీల్లో దామవరపు పనిచేసి నిస్వార్థంగా ప్రజలకు సేవ చేశారని రాజకీయ నాయకులు కొనియాడారు. ఆయన మరణం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అనంతపురం జిల్లా గుత్తి పట్టణ ఎస్సై ఫ్రెండ్లీ పోలీస్ అని నిరూపించాడు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** మంచితనానికి మారుపేరుగా నిలిచిన మన గుత్తిలిఎస్సై సురేష్ బాబులిప్రజలతో అన్ని విధాలుగా సమాధానాలు ఇస్తూ అందరికీ న్యాయం. సమానంగా న్యాయం చేస్తున్న మన మనసున్న మహారాజు గుత్తి ఎస్సై కి వందనాలు ప్రజలు ఎంతో సంతోషంతో వ్యక్తం చేస్తున్నారు. ఆయన ఎస్సైగా పదోన్నతి తీసుకున్న వెంటనే ఆయన ఎంతోమంది శాంతిభద్రతల గురించి అవగాహన తెలియపరుస్తూ ఎటువంటి కార్యకలాపాలకు పడకుండా ప్రజల్లో అవగాహన తెలియ జేస్తున్న.గుత్తి పట్టణం లో పోలీస్ స్టేషన్లో ఎంతోమందికి. సమానమైన న్యాయబద్ధంగా అందరికీ చట్టం ఒకటే అనే విధంగా సమాన న్యాయం చేస్తున్నాడు ఆయన ఎంతో గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషిగా ప్రజల్లో మెప్పు పొందాడు. ఆయన ఎన్నో అవార్డులు పొంది పై ప్రమోషన్లకు వెళ్లాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను ఎన్నో విజయాలను సాధించాలని కోరుకుంటున్నారు ప్రజలు. ఫ్రెండ్లీ పోలీస్ అని అర్థం తెలిపిన గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనసున్న మహారాజు మన గుత్తి పోలీస్ స్టేషన్లిఎస్సై.సురేష్ బాబులి ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు.

# భారత దేశ రాజకీయచరిత్రలో మరోసువర్ణ అధ్యాయం!..

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్!..**




**వి.ఆర్.పురం,జూన్10(ప్రజాజ్యోతి ప్రతినిధి)** మిషన్ ప్రజాస్వామ్య పద్ధతిలో వరుసగా 4,399 రోజులపాటు,భారతదేశ ప్రధానమంత్రిగా సేవలందిస్తూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ రికార్డును అధిగమించిన మన భారతదేశ ప్రధాని నరేద్ర మోదీ,కి హృదయపూర్వక అభినందనలు తెలిసినఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఈసందర్భంగా ఆయన మనస్సులోని భావాలను వివరించారు.సాధారణ కుటుంబం నుంచి ఎదిగి, తన కృషి,దూరదృష్టి, అంకితభావంతోభారతదేశాన్ని, ప్రపంచ వేదికపై మరింతఉన్నత స్థాయి కి తీసుకెళ్లిన నాయకుడు నరేద్రమోదీ,సబ్కాసాథ్,సబ్కా వికాస్"స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమం ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల వైపు దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ఆయన నాయ కత్వం ప్రతి భారతీయుడికి గర్వకారణంమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అభినం దిస్తూ వేదికపం చుకున్నారు.

# ఆరోగ్యవతమైన సమాజం కోసం యోగా అత్యంత అవసరం

- ప్రతీ ఒక్కరూ యోగాను దినచర్యగా అలవరుచుకోవాలి

- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు



**పొందూరు , జ్యోతి న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు పొందూరు మండల కేంద్రంలో.స్తానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం నాడు ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు ఆధ్వర్యంలో మండల స్థాయి యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని శారీరక ,మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే జీవన విధానం అని తెలిపారు. నేటి వేగవంతమైన జీవనశైలి లో ఒత్తిడిని అధిగమించి ఆరోగ్యం గా ఉండేందుకు యోగా ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను దినచర్యగా అలవర్చుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న యోగాంధ్ర 2026 ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ లు పొందూరు సింహాచలం ,దుంపల అప్పన్న , ఏ. ఓ మధుసూదన రావు , ఏ.పి. ఓ శ్రీనివాస రావు , ఏ.పి.యం గురుగుబెల్లి శ్యామల. రావు , పి.డి లు ,పి.ఈ. టి లు ,పంచాయతీ కార్యదర్శులు , సచివాలయం సిబ్బంది ,మం డల పరిషత్ కార్యాలయం సిబ్బంది ,ఉపాధి కూలీలు మొత్తం కలిపి 300 మంది పాల్గొన్నారు.

# సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలపండి. యం. డి.. జమాల్ ఖాన్



**చింతూరు జూన్ 10 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అన్నిటిని ప్రజలకు చెందేటట్లు చూడాలని, ఏ కార్యక్రమాలు చేపట్టింది ప్రజలకు తెలియజేయాలని చింతూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు యం. డి.జమాల్ ఖాన్ నాయకులను, కార్యకర్తలకు సూచించారు. నిమ్మలగూడెం గ్రామంలో ముఖ్య కార్యకర్తల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నెల రెండవ బుధవారం నిర్వహించే ఈ మండల స్థాయి సమావేశంలో మండలంలోని పార్టీ బలోపేతం, గ్రామ స్థాయిలో సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ కార్యక్రమాల విస్తరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడడం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కృషి చేయడం పార్టీ శ్రేణుల బాధ్యత అని పేర్కొన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమం, డూప్లికేట్ ఓటర్ల జాబితాలో అవసరమైన మార్పులు, 2002 ఓటర్ జాబితాను ప్రస్తుత ఓటర్ జాబితాతో అనుసంధానం చేయడం, ఓటర్ల ఫోటో అప్‌డేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని బూత్ ఇన్‌చార్జీలకు దిశానిర్దేశం చేశారు .మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహిస్తూ, రానున్న కార్యక్రమాల్లో సమన్వయంతో ముందుకు సాగాలని నాయకత్వం పిలుపునిచ్చింది. పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంస్థాగత బలోపేతం దిశగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జహంగీర్,ఇల్లా చిన్నారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోలవరంజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు!..





**"యోగాంధ్ర-2026"!..ఇంచార్జీ ఎం.పి.డి.ఓ, జగన్నాథ రావు!..**

**వి.ఆర్.పురం,జూన్10(ప్రజాజ్యోతి ప్రతినిధి)**యోగాంధ్ర 2026లో భాగంగా బుధవారం, 10.06.2026న వి.ఆర్.పురం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి"యోగా" కార్య క్రమాన్ని"యోగా ట్రైనర్ల" సమక్షంలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఇంచార్జీ ఎం.పి.డి.ఓ,జగన్నాథ రావు, స్పష్టంచేశారు. ఈకార్య క్రమానికి ఆయుష్ వైద్యులు,ముఖ్య అతిథిగాహాజరై యోగా ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా,వారు మాట్లా డుతూ, "యోగా అనేది కేవలం శారీరక వ్యాయామంమాత్రమే కాదు. ఇది శారీరక,మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని సమన్వయం చేసే ఒక పురాతన జీవన విధానమని వివరించారు. "యోగ"అనేపదం సంస్కృత ధాతువు "యుజ్"" అంటే 'కలయిక' నుండివచ్చిందని సూచించారు. ఇదివ్యక్తిగత చైతన్యాన్ని విశ్వచైతన్యంతో అనుసంధానం చేస్తుందని, తెలిపారు .క్రమం తప్పకుండా" యోగా"చేయడంవల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, "ప్రతిరోజూ యోగా సాధన వలన ఒత్తిడి తగ్గుతుందని, చెప్పారు. శారీరక దృఢత్వం పెరుగుతుంది, రక్తపోటుని యంత్రణలో ఉంటుందని,శ్వాసకోశ వ్యవస్థ మెరుగుప దుతుందనిపేర్కొన్నారుఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండలంలోని అన్ని పంచాయతీల కార్యద ర్శులు, సచివాలయ సిబ్బంది,మండల పరిషత్ సిబ్బంది యోగా ట్రైనర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బూత్ లెవల్ ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలి..టిడిపి నాయకులు

కౌతాళం నందు మండల స్థాయి (సర్)స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమావేశం.

కార్యకర్తలకు దిశనిర్దేశం చేసిన జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య మరియు ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి

సోదరులు రామకృష్ణ రెడ్డి పారదర్శకతతో, బాధ్యతగా ప్రతి కార్యకర్త పనిచెయ్యాలి....మండల అధ్యక్షులు సురేష్ నాయుడు ఒక్క నకిలీ ఓటు ఉండకూడదు,ఇది ప్రజాస్వామ్యానికి మనం ఇచ్చే గౌరవం...

సీనియర్ నాయకులు ఆదివప్పగౌడ్,సింగల్ విండో చైర్మన్ వెంకటపతి రాజు,పట్టాభి క్లస్టర్ కార్తికి చంద్ర,ఈరన్న, తిక్కయ్య






**కౌతాళం జూన్ 10 ప్రజా జ్యోతి** బుధువారం రోజున కౌతాళం మండలం రాజానగర్ క్యాంపు నందు కార్యకర్తలకు బూత్ కన్వీనర్లకు, యూనిట్ ఇంచార్జీలకు మరియు గ్రామ అధ్యక్షులకు(సర్) నకిలీ ఓట్ల తొలగింపు, మరణించిన వ్యక్తుల ఓట్ల తొలగించి,ఓటర్ లిస్ట్ నందు తప్పులు ఉంటే సరిదిద్ది,18సం"నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కలిపించి ప్రజాస్వామ్యనికి రక్షణగా నిలువలాని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామలింగ అన్న,కురువ వీరేష్,అయ్యప్ప,సన్నప్ప, డా"రాజానందు,ముకన్న, గిరి, రమేష్, రామన్న గౌడ్,నభీ సాబ్,షేక్షవాలి,చంద్రప్ప గౌడ్, కురువ నగేష్ మొదలగు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

## గిరిజన క్రీడాకారులకు వాలీబాల్ కిట్టు పంపిణీ చేసిన జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి.



**అనంతగిరి మండలం. జూన్ 10. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం . ఎగు శోభ గ్రామ పంచాయతీ పరిధి దండబాడు గ్రామానికి చెందిన యువ గిరిజన వాలీబాల్ క్రీడాకారులకు అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సి.హెచ్ మురళి సొంత నిధులతో కొనుగోలు చేసిన వాలీబాల్ కిట్టను బుధవారం నాడు వాలీబాల్ క్రీడామైదానంలో అందజేశారు. క్రీడలను ప్రోత్సహించడంలో జనసేన పార్టీ అధ్యక్షులు మురళి చొరవ అమోఘమని పేద క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తే గిరిజన క్రీడాకారులు ఉన్నత శిఖరాలకు ఎదగగలరని క్రీడాకారులు కొనియాడారు. అధ్యక్షుడు వెంట పార్టీ నాయకులు బొంజు బాబు.రామారావు. లక్ష్మణరావు ఉన్నారు.

## బాలకృష్ణ 66వ పుట్టినరోజు వేడుక



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** బాలయ్య బాబు 66 వా పుట్టినరోజు.సందర్భంగా శ్రీ ప్రసన్న పార్వతి భోగేశ్వర స్వామి దేవాలయం నందు అభిషేకము జరిపించడం జరిగినది. పూజ.అర్చనలతో పాటు అలాగే బాలయ్య బాబు పసిపిల్లోని ఏ కల్పసం. లేని.చిన్నపాప తో.జయశ్రీ తో కేక్ కటింగ్ చేయడమైనది టిడిపి పామిడి టన్ మాజీ ప్రధాన కార్యదర్శి పి శ్రీరాములు.

## పామిడిలో తూనికల కొలతల అధికారులు విస్తృత తనిఖీలు

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు**



తూనికల కొలతల ఇన్స్పెక్టర్ వై.జి శంకర్ బుధవారం పామిడి పట్టణంలో వివిధ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. బీసీసీ రోడ్ నందు ఉన్న వివిధ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించగా. వాటిలో కొన్ని షాపుల్లో ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాల్లో భారీ తేడాలు ఉండడంతో ఆ దుకాణాలపై కేసులు నమోదు చేశారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తూనికల కొలతల సిబ్బంది మరియు తదితరులు పాల్గొ న్నారు.

## బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



**హాలహర్వి జూన్ 10, ప్రజా జ్యోతి:-** చిన్నతనంలోనే నటనను ప్రారంభించి యువరత్నగా ఎదిగి, నటసింహంగా బాక్సాఫీస్ రికార్డులను లయన్ గా,ఆ తరం నుండి ఈ తరం చిన్నపిల్లల అభిమానం పొందిన నటుడు నందమూరి బాలకృష్ణ 66వ జన్మదిన వేడుకలు బుధవారం హాలహర్వి మండల కేంద్రములో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ అసుండి శ్రీధర్ మాట్లాడుతూ కేవలం నటనలోనే కాదు,నిజజీవితంలో కూడా ఎంతోమంది క్యాన్సర్ బాధితుల జీవితాలలో వెలుగులు నింపిన వెలుగు " బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్" అన్నారు. ప్రజాసేవలో హిందూపురం నియోజకవర్గం నుండి వరుసగా మూడు పర్యాయాలు గెలిచిన శాసనసభ్యుడు,పద్మభూషణుడు "నందమూరి బాలకృష్ణ" జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జి ప్రహ్లాద రెడ్డి, ఆలూరు మార్కెట్ యార్డ్ నెంబర్ బండారు మారుతి ,కమలాకర్, ఉమాకాంత్ స్వామి, నాగరాజు, ప్రసాద్, మల్లన్న పూజారి, లేపాక్షి తదితరులు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# కోలుములపల్లెలో రూ.25 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం





**ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డికి గ్రామస్థుల కృతజ్ఞతలు**

**బేతంచెర్ల : జూన్ 10 (ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండలంలోని కోలుములపల్లె గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, కాలువల నిర్మాణ పనులను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి బుధవారం ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మెరుగైన రహదారులు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య వ్యవస్థలు మరియు ఇతర ప్రాథమిక వసతులను ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. డోన్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్రామాల్లో రహదారి, కాలువల సదుపాయాలు మెరుగుపడడం వల్ల ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు గ్రామాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం పూర్తికావడంతో గ్రామస్థులు ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫజల్ రహిమాన్, మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్ , పంచాయతీరాజ్ శాఖ ఏ ఈ మహేష్ , మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్ల నాగయ్య , టిడిపి పట్టణ కార్యదర్శి ,బుగ్గన ప్రసన్న లక్ష్మి ,ఎరుకలచేరు శివ , కృష్ణవర్ధన్ రెడ్డి , అడ్వకేట్ భాస్కర్ రెడ్డి , గూటుపల్లె సోమశేఖర్ రెడ్డి, తిరుమలేష్ చౌదరి , ఉన్నం సుధాకర్ , పాల శేఖర్ , 10వార్డ్ కౌన్సిలర్ రామాంజనేయులు, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మేకల నాగరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి రూబెన్ , నాగరాజు , వారాల రాముడు , లొద్ద రామమద్దయ్య, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లొద్ద శేఖర్ , బిజెపి జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి, బిజెపి కన్వీనర్ బుగ్గన కావ్య శ్రీ ,నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అన్నవరం పలు కుటుంబాలకు ముదునూరి మురళీ కృష్ణంరాజు పరామర్శ





**--ఒక్కొక్క కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం**

**కాకినాడ జిల్లా జూన్ 10(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకులు,నరసాపురం పార్లమెంటు పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో మూడు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. డయాలసిస్ సమస్యతో బాధపడుతున్న సిరికోటి నానిబాబు తల్లి వీరమ్మ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబాన్ని పరామర్శించి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎంటిపల్లి సత్తిబాబు తండ్రి అప్పారావు ఇటీవల అకాల మరణం చెందిన నేపథ్యంలో కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే సత్తిబాబు కాలికి గాయం అయిన కారణంగా ఆయనను కూడా పరామర్శించి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఎంపీటీసీ కొండే లక్ష్మి అల్లుడు వీరబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన నేపథ్యంలో ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్,ఎంపీటీసీలు దడాల సతీష్,కొండే సతీష్,గొనగాల అజయ్,పలివెల కొండలరావు, పలివెల ఈశ్వరరావు,గంపల సత్తిబాబు,కొల్లు చిన్నా,గుల్లా ఆనంద్,గంపల జయ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనంతో పనులా.. పార్టీ ప్రచారాలా..

## కూనవరం బస్ స్టేషన్ నిధుల వ్యవహారంలో టీడీపీ నేతల జోక్యంపై సీపీఎం ఆగ్రహం

## ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని విమర్శ

## ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్

**కూనవరం, జూన్ 10 (ప్రజాజ్యోతి):** కూనవరం మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) బస్ స్టేషన్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం రూ.4.77 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడం స్వాగతించదగ్గ విషయమేనని, అయితే ఆ నిధుల వ్యవహారంలో అధికార పార్టీ నాయకుల జోక్యం పెరగడాన్ని సీపీఎం కూనవరం మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, పాయం సీతారామయ్యలు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ఆర్టీసీ అధికారులు నిర్వహించాల్సి ఉండగా, వాటిని ఒక రాజకీయ పార్టీ ప్రచార కార్యక్రమాలుగా మార్చడం సరికాదన్నారు. బస్ స్టేషన్ అభివృద్ధికి సంబంధించిన అధికారిక కార్యక్రమాల్లో డిపో మేనేజర్ లేదా సంబంధిత అధికారులు ముందుండాల్సి ఉండగా, కేవలం అధికార పార్టీ నాయకులతోనే కార్యక్రమాలు నిర్వహించడం ప్రోటోకాల్‌కు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో జరిగే పనుల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలను భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉందని, కానీ ఇందుకు భిన్నంగా పార్టీ నాయకులతో మాత్రమే కార్యక్రమాలు నిర్వహించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఆర్టీసీ అభివృద్ధి పనులపై అధికారులే వివరాలు వెల్లడించాల్సి ఉండగా, రాజకీయ



నాయకులు క్రెడిట్ కోసం పోటీ పడటం వల్ల సంస్థ స్వయంప్రతిపత్తి దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. బస్ స్టేషన్‌కు సీసీ రోడ్డు నిర్మాణం జరగడం సంతోషకరమే అయినప్పటికీ, ప్రజాధనంతో చేపట్టే పనులకు రాజకీయ రంగులు పులమడం సరికాదని సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య పేర్కొన్నారు. ఆర్టీసీ అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. కూనవరం బస్ స్టేషన్ ప్రజలందరికీ చెందిన ఆస్తి అని, ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ జోక్యాన్ని నివారించేందుకు ఆర్టీసీ ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# కౌతాళం తాసిల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రజనీకాంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన.

**వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దాట్ల సుబ్బరాజు**

**కౌతాళం, జూన్ 10 ప్రజా జ్యోతి** కౌతాళం డిప్యూటీ తాసిల్దార్ గా ఉన్న రజనీకాంత్ రెడ్డికి పదోన్నతి పొంది తాసిల్దార్ గా నియమించడం జరిగింది. అనంతరం బుధవారం రోజున రజనీకాంత్ రెడ్డిని కౌతాళం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువ పూల మాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన వైసిపి సీనియర్ నాయకులు దాట్ల సుబ్బరాజు ఈ కార్యక్రమంలోవైఎస్సార్సీపీ నాయకులు గణపతి రాజు, కుమార్ రాజు,డాక్టర్ అప్పులు, రాజ్యహమ్మద్, ఆనంద్,ఉపేంద్ర గౌడ్, సత్య గౌడ్,రాము, డ్రైవర్ లింగన్న, మూలేమాన్ నరసింహులు,ఎన్టీఆర్ నగర్ ఆనంద్,వీరేష్, సాయిబాబా,మోదిన్ సాబ్,దాట్ల యూత్ తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా వ్యతిరేక మాసోత్సవం పై ర్యాలీ



**బ్రహ్మంగారిమఠ- ప్రజా జ్యోతి జూన్ 10** మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బుధవారం మలేరియా వ్యతిరేక మాసోత్సవం లో భాగంగా స్థానిక వైద్యాధికారి సంపత్ కుమార్,బద్వేల్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ కలిసి మలేరియా మరియు డెంగ్యూ పై వ్యాధిపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రాబోయే రోజుల్లో వర్షాకాలం వస్తుండడంతో ప్రతి ఒక్కరూ దోమల నివారణకై దోమతెరలు వాడాలని వారు సూచించారు. అలాగే మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీరు నిల్వ ఉండకుండా వారానికి ఒకసారి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని వారు కోరారు. నీరు నిల్వ ఉంచినట్లయితే నీటిలో లార్వాలు పెరిగి అవి దోమలుగా తయారవుతాయని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు మాధవ నాయుడు,వెంకటరెడ్డి,జనార్ధన్,ఎల్.టి రమణ,ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్ వీర జోష్ణ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి హుండీ లెక్కింపు



**కౌతాళం జూన్ 10 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహ ఈరన్న స్వామి ఆలయం నందు బుధవారం రోజున 74 రోజులకు సంబంధించి హుండీ లెక్కించారు. అందులో 1,27,68,230/-రూపాయలు వచ్చింది. బంగారం 46 గ్రాములు 280 మిల్లి గ్రాములు, వెండి 14కేజీలు 420 గ్రాములు వచ్చిందని వారు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు దేవస్థానం డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీమతి కె.వాణి మేడమ్ మరియు టి.జి పాం దురంగా శెట్టి చైర్మన్ ఆధ్వర్యంలో మరి యు పాలకమండలి సభ్యులు ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో హుండీ పర్యవేక్షణ అధికారి బి.సుధాకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ ఎండోమెంట్స్ ఆఫీసర్,కర్నూల్, దేవస్థాన పర్యవేక్షకులు, అర్చకులు మరియు ఇతర సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఉరుకుంద సిబ్బంది మరియు శ్రీ భ్రమరాంబ సేవాసమితి ఆదోని వారు పాల్గొనియున్నారు.

# ప్రజా సంక్షేమమే టిడిపి లక్ష్యం...........



**చాగలమర్రి , జూన్ 10( ప్రజాజ్యోతి న్యూస్) ;** మండల కేంద్రంలోని చాగలమర్రిలో టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించడంలో దేశంలోనే అగ్రహారంలో ఉంది అంతేకాకుండా రాష్ట్రంలో పరిశ్రమలు రాజధాని అభివృద్ధి అన్ని జిల్లా కేంద్రాల నుంచి రాజధానికి అనుసంధాన రోడ్లు త్వరలో అర్హులందరికీ వృద్ధాప్య అంగవైకల్యా పింఛన్లు మంజూరు చేసే ప్రక్రియ జరుగుతున్నాయని అన్నారు. ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి చొరవతో గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు గ్రామాల అనుసంధాన రోడ్లు రైతులకు చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందించే కార్యక్రమం ఇలా అన్ని విషయాల్లో ప్రజల పక్షాన నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చాగలమర్రి పట్టణ ఉపాధ్యక్షుడు కామిశెట్టి రమేష్ , టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు , బిసి సంఘం నాయకులు , ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు కశినేని ఓబులేసు , శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ వీరం రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి , కార్యకర్తలు , అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై సత్తా చాటాలి



**హోళగుంద, జూన్ 10, ప్రజా జ్యోతి న్యూస్:-** రానున్న రోజులలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రతి కార్యకర్త దృష్టి సారించి తెలుగుదేశం పార్టీ విజయానికి నాంది పలకాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ తుంబలం తిప్పయ్య అన్నారు. బుధవారం స్థానిక ఎల్ఎల్సి అతిథి గృహం నందు ఆలూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జ్ వీరేంద్ర అధ్యక్షతన ఎస్ ఐ ఆర్, ఓటర్ నమోదు ప్రక్రియపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ తిప్పయ్య మాట్లాడుతూ యూనిట్ స్థాయి సమావేశాల నుండి వచ్చిన ప్రధాన సమస్యలు, సూచనలు, పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు ఎస్ ఐ ఆర్, ఓటర్ లిస్టు అంశాలపై తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రతి కార్యకర్త నిర్లక్ష్యం వహించకుండా పార్టీ అభివృద్ధికి, పార్టీ గెలుపుకై, వైకుంఠం జ్యోతి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన సమీప కాలంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజల దృష్టికి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. అందులో భాగంగానే ప్రతినెల రెండవ బుధవారము ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ,ఈ.గోవింద గౌడ్, చిన్నహ్యాట శేషగిరి, హెబ్బటం విష్ణువర్ధన్ రెడ్డి, అబ్దుల్ సుబాన్, దుర్గయ్య, పంపాపతి, ముల్లా నబిరసూల్,మురళి,ఎర్రిస్వామి, బాబు సాబ్,బాగోడి రాము, వెంకటగిరి, వలి భాష తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగుమందుల అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి



**మదనపల్లి జూన్ 10 ప్రజా జ్యోతి** జిల్లాలోని పలు ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాల్లో నకిలీ విత్తనాలు, నాసిరకం పురుగుమందులు విక్రయిస్తున్నారనే రైతుల ఫిర్యాదులు పెరుగుతున్నాయని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.బుధవారం మదనపల్లి స్థానిక రైతు సంఘం కార్యాలయంలో రైతు సంఘం నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని ఫర్టిలైజర్స్ షాపులపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించి, నకిలీ విత్తనాలు, నాసిరకం పురుగుమందులు, గడువు ముగిసిన ఉత్పత్తులను విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రైతులు కొనుగోలు చేసే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు సంబంధించి ప్రతి దుకాణం తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని కోరారు. రసీదు లేకపోవడం వల్ల నష్టపోయిన రైతులు ఫిర్యాదు చేసే అవకాశం కోల్పోతున్నారని తెలిపారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నకిలీ ఉత్పత్తుల విక్రయాలను పూర్తిగా అరికట్టాలని, రైతులను మోసం చేసే వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వంగిమళ్ళ రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. నకిలీ విత్తనాలు, మందుల అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి హరి, రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు, ఆనంద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వర్షానికే చెరువును తలపిస్తున్న ప్రభుత్వ పాఠశాల



**హోలహర్వి మండలం జూన్ 10, ప్రజా జ్యోతి:-** చిన్న వర్షానికే.. చెరువును తలపిస్తున్న ప్రభుత్వ పాఠశాల మొన్న కురిసిన వర్షానికి ప్రభుత్వ పాఠశాల ఆవరణ చెరువును తలపిస్తుంది. హోలహర్వి మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఆవరణం నీటితో నిండిపోయింది అని గ్రామస్తులు తెలిపారు.రెండు రోజుల తర్వాత పాఠశాలలు తెరుచుకొనున్నాయి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అని అన్నారు.చిన్న వర్షానికే.. చెరువును తలపిస్తున్న ఆవరణ చూసి పలువురు గ్రామస్తులు మండిపడుతున్నారు. పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలవకుండా విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు నాగరాజు, గాదిలింగ, విజయ్ కోరారు

# వేరుశెనగ విత్తనాల రిజిస్ట్రేషన్ ప్రారంభం

మండల వ్యవసాయ శాఖ అధికారి జిలాన్ భాష



**హోలహర్వి జూన్ ,10ప్రజా జ్యోతి :-** రైతు సేవా కేంద్రంలో రైతులు తమ వివరాలు ఖరీఫ్ సీజన్లో వేసే వేరుశెనగ విత్తనాల కొరకు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.హోలహర్వి మండల పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఖరీఫ్ సీజన్ వేరుశెనగ విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ ప్రారంభమైనట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి జిలాన్ భాష తెలియజేశారు. క్వింటాల్ ధర రూ.10,200 కాగా, సబ్సిడీ ధర రూ.4,080 పోను రైతు చెల్లించాల్సి ధర రూ.6,120 ఉంటుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. రైతులందరూ ఈ యాప్ ను తమ ఆధార్ నెంబర్ ద్వారా నమో చేసుకోవాలని తెలిపారు. యూరియా, డి ఏ పి ఎరువులు పక్కదారి పట్టకుండా ఏపీ ప్రభుత్వం డిజిటల్ విధానంలో సరికొత్త ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ ద్వారానే పంపిణీ జరుగుతుంది. రైతులు తమ ఆధార్ నెంబర్ ద్వారా బుక్ చేసుకుని డీలర్ నుండి ఎమ్మార్పీ ధరలకే ఎరువులు పొందవచ్చు అన్నారు. అక్రమాలకు పాల్పడితే వ్యాపారస్తులపై కఠిన చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు.

# బేతంచెర్లలో ఘనంగా జన్మదిన వేడుకలు




**బేతంచెర్ల: జూన్ 10,(ప్రజా జ్యోతి)** హిందూపురం హ్యాట్రిక్ ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటుడు శ్రీ నందమూరి బాలకృష్ణ గారి జన్మదిన వేడుకలను బేతంచెర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కరుణ, ఆశ, సేవాభావాలకు ప్రతీకగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా వేలాది మందికి సేవలందిస్తున్న మా బాలయ్య బాబు గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నాము. సమాజానికి స్ఫూర్తినిస్తూ, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించి, ఇలాగే సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలూరు వెంకటేశ్వర్ రెడ్డి, షేక్షావలి చౌదరి , తిరుమలేష్ చౌదరి, తదితర నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ వర్క్‌షాప్ సమావేశం టిడిపి మండల కన్వీనర్ కసిం వలి




**నందవరం జూన్ 10(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులు కాసీంవలి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ పుష్పావతి ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ వర్క్‌షాప్, కార్యకర్తల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు.అలాగే బీఎల్ఏల బాధ్యతలు, ఓటర్ల ధృవీకరణ విధానం, మైటీడీపీ యాప్‌లో వివరాల నమోదు, నవీకరణ అంశాలను వివరించారు. దీని ద్వారా ఓటరు జాబితాల్లో మరింత పారదర్శకత మరియు ఖచ్చితత్వం తీసుకురావచ్చని అని అన్నారు. జూన్ 14వ తేదీ నుండి ఓటరు ధృవీకరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని బీఎల్ఏలకు పిలుపునిచ్చారు. నట విఖ్యాత సార్వభౌమ నందమూరి బాలకృష్ణ 66వ పుట్టినరోజు వేడుకలు నందవరం పార్టీ కార్యాలయంలో ఘనంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జ్లు, బూత్ లెవల్ ఏజెంట్లు వార్డు/గ్రామ నాయకులు ఇబ్రహీంపురం శంకరమ్మ, హలహార్వి ఎర్రన్న, నాగరాజు, నందవరం భీమ్ శేఖర్, పులిచింత షరీఫ్, కురువ వీరేష్, సోమలగూడూరు వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పొందూరు లో టీడీపీ క్లస్టర్ యూనిట్ ఇంచార్జిల సమావేశం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ,ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాల మేరకు పొందూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ ఆధ్వర్యంలో యూనిట్ క్లస్టర్ ఇంచార్జి లతో సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం పరిపాలనపై ,సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలు ,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా చిగిలపల్లి రామ్మోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం ,రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా పారదర్శక పాలన సాగిస్తుందన్నారు. గ్రామ స్థాయి లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించడానికి ఇటువంటి సమావేశాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టి. ఎన్.టి.యు.సి అధ్యక్షులు గాడు నారాయణ రావు ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మాజీ ఏ.ఎం.సి చైర్మెన్ అన్నెపు రాము ,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , చింతాడ వాసుదేవ రావు , ఏ శ్రీనివాస రావ ,సి.హెచ్ వరద రాజులు ,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం నూతన తహాశీల్దార్ కీర్తికి ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి శుభాకాంక్షలు



**కాకినాడ జిల్లా జూన్ 10(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండల నూతన తహశీల్దార్గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి కె. కీర్తిని ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) తహశీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నతిపై ఏలేశ్వరం తహశీల్దార్గా బాధ్యతలు చేపట్టిన కీర్తికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఆమె హయాంలో మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎంపీపీ బుజ్జితో పాటు టీడీపీ నాయకులు సుంకర సత్యనారాయణ తదితరులు కూడా తహశీల్దార్ కీర్తికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఏలేశ్వరంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరామర్శ

--బాధితులకు బియ్యం,నగదు సహాయం

--బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా



**కాకినాడ జిల్లా జూన్ 10(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మున్సిపాలిటీ 20వ వార్డు క్వారీ పేటలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధమైన రెండు బాధిత కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరామర్శించారు.స్థానిక పట్టణ నాయకులతో కలిసి ఆమె అగ్ని ప్రమాద స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.ప్రమాద ఘటన వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు.అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన సీలు సుబ్బారావు, సీలు సురేష్ కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.బాధిత కుటుంబాలకు బియ్యం మరియు నగదును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని ఏలేశ్వరం తహశీల్దార్‌ను,సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం తహశీల్దార్ కె. కీర్తి,పట్టణ నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,అలమండ చలమయ్య,సామంతుల గోపి, ఎండగుడి నాగబాబు,రాయుడు చిన్నా,పెంద్ర శీను,కరోతు గాంధీ,కోట్ల కృష్ణ,పతివాడ అఖిలేష్,ఆర్ఐ పొన్నాళ్ళు,వీఆర్వోలు అవసరాల కిషోర్,కొట్టేటి సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఏర్పాటు





**కంబదూరు జూన్ 10:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు , సువర్ణ రాజు మాదిగ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం తాలూకా అధ్యక్షుడు డాబా రమేష్ ఆధ్వర్యంలో ఈ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. కమిటీలో అధ్యక్షుడిగా జేసీబీ బాబు, ఉపాధ్యక్షుడిగా గణేష్, గౌరవ సలహాదారుడిగా ఆనంద్, కార్యదర్శిగా నాగేంద్ర, కోశాధికారిగా రోహిత్, మండల కన్వీనర్‌గా గంగాధర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షుడు డాబా రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ దళితులపై జరుగుతున్న దాడులు పూర్తిగా ఆగడం లేదన్నారు. దళితుల హక్కుల పరిరక్షణతో పాటు సామాజిక న్యాయం సాధన కోసం గ్రామస్థాయి నుంచి ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో మండల స్థాయిలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు జిన్నె చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షుడు గుబనపల్లి నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మీనుగుల ఓబులేష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు సాకే చంద్ర, జిల్లా కన్వీనర్ దొనస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కత్తిపూడిలో టీడీపీ ఎస్ఐఆర్, మండల స్థాయి క్లస్టర్ సమావేశాలు నిర్వహణ





**--పార్టీ బలోపేతం,ఓటరు జాబితా సవరణపై వెన్నా శివ,పర్వత సురేష్ దిశానిర్దేశం**

**కాకినాడ జిల్లా జూన్ 10(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** శంఖవరం మండలం కత్తిపూడిలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ఈగల దేవుళ్ల ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ కార్యక్రమంతో పాటు మండల స్థాయి క్లస్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్,క్లస్టర్ 7 ఇంచార్జి వెన్నా శివ,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్ 8 ఇంచార్జి పర్వత సురేష్,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయాలని,ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా బూత్ స్థాయి నాయకులు బాధ్యతతో పనిచే యాలని తెలిపారు. అలాగే మండల,క్లస్టర్,యూనిట్ స్థాయిల్లో సమన్వయం పెంచుకుంటూ పార్టీ కార్యక్రమాలను విజయవం తంగా అమలు చేయాలని సూచించారు.రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్య క్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు వీర్ల సూరిబాబు,బొమ్మిడి సత్తిబాబు,బద్ది రామారావు,గాబు కృష్ణ మూర్తి,సాద నాల లక్ష్మిబాబు,కీర్తి సురేష్,కర్రి శివాజీ, మందపల్లి కృష్ణ, కొయ్యా రమణ, పీర్ల నాగేశ్వరరావు,పోకల ప్రసాద్,క్లస్టర్ ఇన్‌చార్జులు,యూనిట్ ఇన్‌చార్జులు,బూత్ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐక్యతతో పోరాడుదాం స్థానిక ఎన్నికలలో విజయం సాధిద్దాం

**మండల తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీల సమావేశంలో నాయకుల మొదటి తీర్మానం.**



**అనంతగిరి మండలం. జూన్ 10. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల కేంద్రమైన అనంతగిరి సామాజిక భవనం వద్ద మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సో వెరీ సుబ్బారావు అధ్యక్షతన మండల. కమిటీ.అనుబంధకమిటీ.బూత్ కమిటీల సమావేశం బుధవారం నాడు జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడు సుబ్బారావు తో పాటు ఉపాధ్యక్షుడు భీమరాజు. ప్రధాన కార్యదర్శి నరేంద్ర. శంకర్రావు. మండల పార్టీ మాజీ అధ్యక్షురాలు బూర్జలక్ష్మి. జనరల్ సెక్రెటరీ భీమవరపు గంగులు.అరకు నియోజకవర్గం మహిళా ఉపాధ్యక్షురాలు తడవారికి అమ్మ. అరకు పార్లమెంట్ నియోజకవర్గ మహిళా ప్రతినిధి పాంగి రాధిక మండల క్లస్టర్ ఇంచార్జ్ బిడ్డ మహేష్. సీనియర్ నాయకుడు సమరెడ్డి దోన్ను.అరకు నియోజకవర్గ పార్లమెంట్ ఉపాధ్యక్షులు రవీంద్ర తదితరులు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాలు.నిర్ణయాలు. అరకు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి దొర సూచనలు.సలహాలు పాటిస్తూ నాయకులు. కార్యకర్తలు కలిసికట్టుగా ఐక్యతతో పోరాడుదాం రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో విజయం సాధిస్తామని సమావేశంలో మొదటి తీర్మానం చేశారు. నాయకులు కార్యకర్తలు తీర్మాన విషయాలను గుర్తుచేసుకొని పార్టీ అభివృద్ధికి. పార్టీవిజయానికి కృషి చేయాలని నాయకులు సూచించారు. అదేవిధంగా బూత్ కమిటీ ప్రతినిధులు ఓట్లు చెరుపులు మార్పులు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సమావేశానికి నాయకులు.కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కలిసి పని చేద్దాం. ఐక్యతతో పోరాడుదాం. విజయం సాధిద్దాం అనే నినాదాలతో సమావేశం ముగించారు.

# కంకర పరిచారు-రోడ్డు మరిచారు

**కంకర రోడ్డులో ప్రయాణం చేయాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్న రామోజీ నాయక్ తండా ప్రజలు**

**కంబదూరు జూన్ 10:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని రామోజీ నాయక్ తండా ప్రజలు రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తండాకు వెళ్లే మార్గంలో సుమారు ఎనిమిది సంవత్సరాల క్రితం మూడు కిలోమీటర్ల మేర కంకర పరచినప్పటికీ, ఇప్పటి వరకు తార రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి చేరుకోవాలన్నా, అనంతపురం వంటి పట్టణాలకు వెళ్లాలన్నా కంకర రోడ్డుపైనే ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ రహదారిపై ప్రయాణించడం మరింత ప్రమాదకరంగా మారుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. "రోడ్డుకు కంకర పరిచారు కానీ తార రోడ్డు వేయడం మరిచిపోయారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ఇప్పటి వరకు మా సమస్యను పట్టించుకోలేదు. కంకర రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోంది" అని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రామోజీ నాయక్ తండాకు తార రోడ్డు నిర్మాణం చేపట్టి గ్రామ ప్రజల రాకపోకల సమస్యను పరిష్కరించాలని సుగాలి సంఘాల నాయకులు, గ్రామస్తులు కోరుతున్నారు.



# యోగాంధ్ర నిర్వహణలో కమిషనర్ హాసిని ప్రత్యేక ముద్ర

నూతన బాధ్యతల్లోనే సమర్థతకు నిదర్శనం





**బాపట్ల జూన్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ మరియు బాపట్ల పురపాలక సంఘం ప్రత్యేకాధికారి డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఆధ్వర్యంలో బాపట్ల రథం బజార్ వద్ద యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణ, యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. యోగాభ్యాసం వల్ల కలిగే శారీరక, మానసిక ప్రయోజనాలపై యోగా శిక్షకులు ప్రజలకు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటీవలే బాపట్ల మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం. హాసిని, యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవే క్షిస్తూ, వివిధ శాఖలతో సమన్వయం చేస్తూ విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే ప్రజా కార్యక్రమాల నిర్వహణలో తన సమర్థతను చాటుకోవడం విశేషం.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, యోగా శిక్షకులు, పురపాలక సంఘం సిబ్బంది, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాభ్యాసం నిర్వహించారు.

# సినీ రంగంలో మకుటం లేని మహారాజు నందమూరి బాలకృష్ణ

జన్మదిన శుభాకాంక్షలు
తెలియజేసిన తెలుగుదేశం
పార్టీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్బాషా



**రాయచోటి జూన్ 10 ప్రజా జ్యోతి** హిందూపూర్ శాసనసభ్యులు గౌరవనీయులైన నందమూరి బాలకృష్ణ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్ బాషా అనంతరం ఆయన మాట్లాడుతూ బాలకృష్ణ గారి కుటుంబ సభ్యులందరూ ఆయురారో గ్యాలతో సుఖ సంతోషాలతో అల్లాదేవన్నా చల్లగా ఉండాలని బాలకృష్ణ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అల్లాను ప్రార్థించారు.

# ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ప్రభుత్వ విప్ పిడుగు

**హరి ప్రసాద్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన**

**రాయచోటి జనసేన నాయకులు నిమ్మనపల్లి పవన్ కుమార్**



**రాయచోటి జూన్ 10 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ విప్ గౌరవ నీ యులు శ్రీ పిడుగు హరి ప్రసాద్ గారి జన్మదినం సందర్భంగా మంగళగిరి లోని అయన క్యాంపు కార్యా లయం లో అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం జనసేన నాయకులు నిమ్మనపల్లి పవన్ కుమార్ గారు మరియు మహేశ్వర్ రెడ్డి విజయ్ మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కీర్తిశేషులు దుక్క చత్రపతి రెడ్డి స్మారకార్థం ఉపాధి హామీ కూలీలకు వాటర్ బాటిల్స్, అన్నదాన కార్యక్రమం







**మెలియాపుట్టి (ప్రతినిధి): పి రవికుమార్ రెడ్డి ప్రజా జ్యోతి జూన్ 10 :** కీర్తిశేషులు దుక్క చత్రపతి రెడ్డి గారి స్మారకార్థం మెలియాపుట్టి మండల కేంద్రంలోని ప్రైవేట్ కళ్యాణ మండపంలో ఈరోజు ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న సుమారు 300 మంది వేతన దారులకు సేవా కార్యక్రమం నిర్వహించారు. చత్రపతి రెడ్డి గారి కుమారుడు దుక్క నరసింహారెడ్డి శిబాబురి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వడదెబ్బ నుండి రక్షణ కోసం పనికి వెళ్లేటప్పుడు త్రాగునీరు తీసుకెళ్లేందుకు వీలుగా ప్రతి కూలీకి నాణ్యమైన వాటర్ బాటిల్‌ను అందజేశారు. అదేవిధంగా ఎండలో శ్రమించే కూలీలకు రుచికరమైన భోజనాలను ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దుక్క నరసింహారెడ్డి శిబాబురి మాట్లాడుతూ, "నాన్నగారు పేదల సంక్షేమం కోసం, రైతు కూలీల బాగోగుల కోసం జీవితాంతం కృషి చేశారు. వారి ఆశయాలకు అనుగుణంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొని దుక్క చత్రపతి రెడ్డి గారికి నివాళులర్పించారు.

# నందమూరి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గొల్లప్రోలు టీడీపీ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు



**లకాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** సినీ రంగంలో మకుటం లేని మహారాజు, హిం దూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని గొల్లప్రోలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజే శారు.ఈ సందర్భంగా గుండ్ర సుబ్బా రావు మాట్లాడుతూ.. నందమూరి బాల కృష్ణ సినీ రంగాన్ని శాసిస్తూ, మరోవైపు ప్రజాసేవలోనూ తనదైన ముద్ర వేస్తు న్నారని కొనియాడారు. బాలకృష్ణ తో పాటు ఆయన కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ దేవుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. బాలకృష్ణ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయన చల్లని చూపు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని సుబ్బారావు ఆకాంక్షించారు.

# హెల్త్ సెంటర్ల నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు





**చోద్యం చూస్తున్న అధికారులు**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో 72 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ల పనులు నాసిరకంగా జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.తాటిపర్తి సచివాలయం భవనం పక్కనే రూ. 36 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ స్లాబ్ దశలో ఉండగా,రజక కాలనీలో 36 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న మరో హెల్త్ సెంటర్ పునాది దశలో ఉంది. నాసిరకం మెటీరియల్ తో ఈ హెల్త్ సెంటర్లు నిర్మిస్తున్నట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో గొల్లప్రోలు పట్టణానికి చెందిన సదరు కాంట్రాక్టర్ అంచనాలకు విరు ద్ధంగా నాసిరకం మెటీరియల్ వినియోగించి పనులు చేపడు తున్నట్లు తెలిపారు. అధికారులతో కాంట్రాక్టర్ మిలాఖత్ కా వడంతో పనులు లోపభూయిష్టంగా జరుగుతున్నాయన్న విమ ర్శలు వినిపిస్తున్నాయి.కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా హెల్త్ సెంటర్ల పనులు చేస్తుండడంతో భవనాలు నిర్మించిన కొన్నాళ్లకే శిధిలావస్థకు చేరుకునే ప్రమాదం ఉందని స్థానికులు మండిపడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో గొల్లప్రోలు పట్టణ పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో చేపట్టిన పనులన్నీ అధ్వాన స్థితిలో ఉన్నట్లు తెలిపారు.చేసిన పనులకు నాణ్యమైన మెటీరియల్ వాడకపోవడం,వాటరింగ్ కూడా చేయలేదన్నారు.అలాగే పట్టణ పరిధిలో పనులు చేయకుండానే ఎం బుక్ లు,దొంగ బిల్లులు సృష్టించి 3కోట్ల రూపాయలకు పైగా స్వాహా చేశారని కాంట్రాక్టర్ పై తీవ్రమైన ఆరోపణలు వెల్లు వెత్తాయి.అప్పట్లో పనులపై విజిలెన్స్ ఎంక్వైరీ చేయాలన్న డిమాండ్ల సైతం ప్రజల నుండి వినిపించాయి.ప్రస్తుతం ఇతగాడు మండల పరిధిలోకి చొరబడి వర్కుల పేరుతో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చి ప్రభుత్వ సొమ్మును అడ్డగోలుగా దోచుకుంటున్నట్లు స్థానికులు గగ్గోలు పెడుతున్నారు.సంబంధిత అధికారులు హెల్త్ సెంటర్ల పనులు పరిశీలించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడంతో పాటు నిర్మాణ పనులు నాణ్యతగా జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రజలకు కోరుతున్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

**సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం**

**ఎస్సై దిలీప్ కుమార్ గురజాల**



**హోళగుంద, జూన్ 10,ప్రజా జ్యోతి న్యూస్ -** సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ పోలీసు శాఖ ధ్యేయమని ఎస్సై దిలీప్ కుమార్ గురజాల పేర్కొన్నారు.మండల పరిధిలోని నెరినికి గ్రామంలో బుధవారం ఎస్సై గ్రామ సభను నిర్వహించారు. ఈ సభలో గ్రామ ప్రజలకు చట్టాలపై, సామాజిక అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ముఖ్యంగా సమాజంలో మారుతున్న టెక్నాలజీ, ఎదురవుతున్న సవాళ్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.మహిళలపై జరుగుతున్న నేరాల పట్ల గ్రామస్తులు ఎలా అప్రమత్తంగా ఉండాలో వివరించారు. ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ధైర్యం చెప్పారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో పెరిగిపోతున్న సైబర్ మోసాల గురించి ప్రజలకు వివరించారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, బ్యాంక్ వివరాలు, ఓటీపీలు ఎవరికీ చెప్పకూడదని సూచించారు.బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎస్సై స్పష్టం చేశారు. చిన్న వయసులోనే పిల్లలకు పెళ్లిళ్లు చేసి వారి భవిష్యత్తును నాశనం చేయవద్దని, బాల్య వివాహాలను అరికట్టడంలో గ్రామస్తులంతా భాగస్వాములు కావాలని కోరారు.ప్రభుత్వ మరియు పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయాలను సేకరించే ఐ వి ఆర్ ఎస్ కాల్స్ విధానం గురించి, వాటి పట్ల ప్రజలు కలిగి ఉండాల్సిన అవగాహనను వివరించారు.గ్రామంలో ఎవరైనా సరే శాంతికి భంగం కలిగించేలా ప్రవర్తించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, అనవసర గొడవలు సృష్టించినా ఉపేక్షించేది లేదని ఎస్సై హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సరే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ గ్రామ సభలో గ్రామానికి చెందిన ప్రముఖులు, యువకులు, మహిళలు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేబ్రోలులో అక్రమ త్రవ్వకాలను అడ్డుకున్న రైతులు

## ట్రిప్పర్ పోలీస్ స్టేషన్ కు తరలింపు





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** చేబ్రోలు గ్రామంలోని కృష్ణంరాజు చెరువులో గత కొద్దిరోజులుగా అక్రమంగా నిర్వహిస్తున్న త్రవ్వకాలపై రైతులు, గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు.అర్ధరాత్రి సమయంలో జెసిబిల ద్వారా మట్టిని భారీ ట్రిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తుండడంతో సోమవారం అర్ధరాత్రి భారీ సంఖ్యలో రైతులు గ్రామస్తులు చెరువు వద్దకు చేరుకొని త్రవ్వకాలను అడ్డుకున్నారు.మట్టిని తరలించేందుకు సిద్ధంగా ఉన్న ట్రిప్పర్ ను పోలీసులకు అప్పగించారు.అమృత్ సరోవర పథకం ద్వారా అభివృద్ధి చేసిన చెరువులు గోతులమయంగా మార్చి వేశారని ఆరోపించారు.మరో ప్రక్క జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలు పనిచేస్తుండగా ఇరిగేషన్ మైనింగ్ అధికారులు అనుమతులు మంజూరు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువులో ఏర్పాటు చేసిన భారీ గోతులు వల్ల పలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.చెరువులో అక్రమ తవ్వకాలపై ఇరిగేషన్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు.కాగా ఆదివారం అర్ధరాత్రి కూడా అక్రమ తవ్వకాలను రైతులు అడ్డుకొని చెరువులో నుండి జెసిబిలను బయటకు పంపించి వేశారు. అయినప్పటికీ సోమవారం అర్ధరాత్రి మరల యధావిగా తవ్వకాలు నిర్వహించడంతో పెద్ద సంఖ్యలో రైతులు గ్రామస్తులు అక్కడకు చేరుకొని అడ్డుకున్నారు. **ఇరిగేషన్ ఏఈ వివరణ** చేబ్రోలు గ్రామంలో గల కృష్ణంరాజు చెరువుకు మట్టి తవ్వకాలకు మంజూరు చేసిన అనుమతులు ఆదివారంతో ముగిసినట్లు ఇరిగేషన్ ఏఈ పద్మజ తెలిపారు.చెరువులో ఒక మీటర్ లోతు మాత్రమే తవ్వుకునేందుకు అనుమతులు ఉండగా నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేస్తున్నందున అక్రమ తవ్వకాలు జరపవద్దని నోటీసులు సైతం జారీ చేసినట్లు ఏఈ తెలిపారు. కృష్ణంరాజు చెరువులో మట్టి తవ్వకాలు నిర్వహించేందుకు ప్రస్తుతం ఎవరికి పర్మిషన్ లేదన్నారు.చెరువులో రాత్రులు జరుగుతున్న అనధికార తవ్వకాలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.

# దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి




**హోళగుంద, జూన్ 10, ప్రజా జ్యోతి న్యూస్:-** మండల పరిధిలోని నెరణికి గ్రామానికి చెందిన దళిత యువ కుడు గిరిపై గత కొన్ని రోజుల క్రితం స్థల వివా దంలో జరిగిన దాడి ఘటనలో దాడికి పాల్ప డిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని హైకోర్టు సీనియర్ న్యాయ వాది, భారతీయ జనతా పార్టీ నాయకులు పురుషోత్తం రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎల్ఎల్సి అతిథి గృహం నందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయంపై పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగిందన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న పూర్తి వివరాలను పరిగణనలోకి తీసుకోకుండా మరో విధంగా ఫిర్యాదు సిద్ధం చేసి అసలు నిందితులను తప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడిగా ఉన్న పీరాసాబ్ తో పాటు మరో నలుగురిపై కూడా స్పష్టమైన ఆరోపణలు ఉన్నప్పటికీ, వారిని అరెస్ట్ చేయకుండా పోలీసులు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. దాడిలో పాల్గొన్న వారందరినీ వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపాలని డిమాండ్ చేశారు.దళితులపై జరుగుతున్న దాడుల విషయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసిన తర్వాత కూడా సరైన దర్యాప్తు జరగకపోవడం బాధాకరమన్నారు. దళితులకు సరైన న్యాయం జరగకపోతే జాతీయ ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిదానంద, ప్రసాద్, కాశీ విశ్వనాథ్, మృత్యుంజయ గౌడ,వీరేష్,నిజగుణ, మహేష్ బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఓటు ఎంతో విలువైనది

**ఓటు ఒక వజ్రాయుధం లాంటిదిఎస్ ఐ ఆర్ అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం**

**గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు**




**చిన్నమండేం జూన్ 10 ప్రజా జ్యోతి** రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగారి ఆదేశాలతో మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి మరియు మౌర్య రెడ్డి పర్యవేక్షణలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ప్రతి మండలం నందు నిర్వహించడం జరిగిందని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికిని యోజకవర్గపరిశీలకులుగా శ్రీమతిఅనిత యాదవ్ విచ్చేయడం జరిగిందని ఈ సందర్భంగా గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్. 2026 ఓట్ల సవరణ కార్యక్రమం పై చిన్నమండెం మండలం నందు బూత్ క్లస్టర్ యూనిట్ ఇన్చార్జీలు కన్వీనర్లు కో కన్వీనర్లు మరియు బూత్ లెవెల్ ఏజెంట్లతో సమావేశం ఏర్పాటు చేసుకుని వారు జూన్ 15 నుండి బిఎల్ఓలతో కలిసి సమగ్ర ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు 2002 తర్వాత పెళ్లి అయిన ఆడపడుచులకు పెళ్లయిన తర్వాత వారు అత్తగారి ఊరికి వస్తారు వచ్చిన తర్వాత ఇక్కడ వారి పేరు ఓటర్ లిస్ట్ లో ఉండదు కాబట్టి వారు కచ్చితంగా మ్యాపింగ్ చేసుకోవాలి లేకపోతే ఓటు హక్కు శాశ్వతంగా పోతుందని తెలిపారు 2002 ఓటర్ లిస్టులో 2026 ఓటర్ లిస్టు కంపేర్ చేసుకుని మ్యాపింగ్ చేసుకోవాలని ఓటు లేని వారు వారు తాత తండ్రి ఓటుతో మ్యాపింగ్ చేసుకునే ఓటరు ధ్రువీకరణ చేసుకోవాలని తెలిపారు మన ఓటు మన హక్కు లేనియెడల మన ఉనికికి ప్రమాదం అని తెలిపారు మన బిడ్డలు బంధువులు ఉద్యోగం వ్యాపారం రీత్యా బయట రాష్ట్రాలలో ఉన్న విదేశాలలో నివాస ప్రాంతాలలో ఉన్న ఓటు ధ్రువీకరణ చేసుకోవాలి అని తెలిపారు ఈ సమావేశంలో చిన్నమండెం మండల అధ్యక్షుడు ముగిరెడ్డప్ప క్లస్టర్ ఇంచార్జ్ మల్లికార్జున మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్లు హరి యాదవ్ శ్రీనివాసరెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకుడు రాజు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆపరేషన్ దండాయనతో ఆకతాయిలకు చెక్

**మహిళలపై అసభ్య ప్రవర్తనకు పాల్పడిన 301 మందిపై షీట్లు**

**వారం రోజుల్లోనే 26 మందిపై సస్పెక్ట్ షీట్లు నమోదు**




**బాపట్ల జూన్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మహిళలు, చిన్నారుల భద్రతకు భంగం కలిగించే వారిపై జిల్లా పోలీసు శాఖ ఉక్కుపాదం మోపుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ దండాయన లో భాగంగా జిల్లాలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, నేరాలకు పాల్పడిన 301 మంది వ్యక్తులపై షీట్లు తెరవగా, గత వారం రోజుల వ్యవధిలోనే 26 మందిపై సస్పెక్ట్ షీట్లు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ వెల్లడించారు. మహిళలపై గతంలో నేరాలకు పాల్పడిన వారు, చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని ఎస్పీ తెలిపారు. వారు ఎవరిని కలుస్తున్నారు, మళ్లీ నేరాలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయా అనే అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామన్నారు. మహిళలకు సంబంధించిన కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు చేపట్టి 60 రోజులలోపు ఛార్జ్‌షీట్లు దాఖలు చేయడంతో పాటు, అవసరమైతే ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ జరిపించి నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాలో మహిళల భద్రత కోసం ఐదు శక్తి బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వివరించారు. ఈ బృందాలు పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తూ మహిళల భద్రతపై అవగాహన కల్పిస్తున్నాయని తెలిపారు. శక్తి యాప్ వినియోగంపై కూడా విస్తృత ప్రచారం చేపడుతున్నామన్నారు. మహిళలు, చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అవసరమైతే వెంటనే 112 టోల్ ఫ్రీ నంబర్ లేదా శక్తి యాప్ ద్వారా పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# సైబర్ నేరాలపై ప్రజలకు ఎస్. ఐ సత్యన్నారాయణ సూచనలు






**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో, లోలుగు యూనియన్ బ్యాంక్ ఆవరణంలో ఖాతాదారులుకు సైబర్ నేరాలు పట్ల అవగాహనా కార్యక్రమం నిర్వహించారు ఆడవాళ్ళ పై జరుగుతున్న నేరాలపై బ్యాంకుల వద్దకు నగదు కోసం , బంగారం వస్తువులు తాకట్టు రిలీజ్ కోసం వచ్చు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. కొంతమంది నగదు లేదా బంగారము తీసుకువెళ్లే ప్రజలను ఫాలో అవుతూ ఆటోలో ఎక్కించుకోవడం గాని బస్సులలో గాని వారిని మాయమాటలు చెప్పి మభ్యపెట్టి వారి వద్ద ఉన్నటువంటి నగదు లేదా వస్తువులను దొంగలిస్తారన్నారు.ఆపరిచితవ్యక్తులు ఆడవారు కూడా ఉంటారు బస్సులో ప్రయాణించినప్పుడు ఆటోల్లో ప్రయాణించినప్పుడు జాగ్రత్తగా మీ బ్యాగులు గాని మీరు ధరించినటువంటి ఆభరణాలు గాని కట్ చేసి దొంగలించకపోయే అవకాశం ఉన్నదని అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రజలను వారి ఆలోచనలు డైవర్ట్ చేసి వారి వద్ద ఉన్నటువంటి సొమ్మును దొంగలించడం జరుగుతుందని కావున ప్రజలందరూ వారి యొక్క ఆభరణాలు విషయంలోనూ నగదు విషయంలోనూ అత్యంత జాగ్రత్త వహించవలెను ఎవరిని నమ్మకూడదన్నారు.వారితో పాటు ఫాలో అవుతున్న వారిని గమనిస్తూ అనుమానం ఉన్నట్టయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలి 100 లేదా 112 కాలికి డయల్ చేసి తెలియజేయాలన్నారు.

# విశాఖలో కార్డేలియా క్రూయిజ్ విహారం

**విశాఖపట్టణం :** పర్యాటకులకు పండగ లాంటి వార్త. విశాఖలో కార్డేలియా క్రూయిజ్ విహారానికి సిద్ధమైంది. జూన్ 22 నుంచి జూలై 15వ తేదీ వరకూ సముద్రంలో విహరించే అవకాశం మీ ముందు ఉంది. ఈ వివరాలను ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ వెల్లడించింది. ఇక ఈసారి విశాఖ నుంచి చెన్నైకు నాలుగుసార్లు, చెన్నై నుంచి విశాఖకు నాలుగుసార్లు కార్డేలియా క్రూయిజ్ షిప్ విహరించనుంది. తెల్లారి లేచింది మొదలు ఉరుకుల పరుగుల జీవితం.. ఈ కాంక్రీట్ జంగిల్‌లో మనిషన్నవాడు కాస్తా మెషీన్‌గా మారిపోతున్నాడు. రూపాయి వెంట పరుగులతో లైఫ్ స్టైల్ మారి.. అసలైన జీవితాన్ని మర్చిపోతున్నాడు. ఉన్నది ఒకటే జిందగీనని మరిచి.. ప్రతిక్షణాన్ని ఆస్వాదించాలనే విషయాన్ని విస్మరిస్తున్నాడు. మీరు కూడా ఇలాంటి రొటీన్ బోరింగ్ లైఫ్ స్టైయిల్‌తో అలసి పోయారా.. వెనక్కి తిరిగి చూస్తే ఉద్యోగం, జీతం తప్ప జీవితం లేదని భావిస్తున్నారా.. అలాంటి వారికో అద్భుత అవకాశం.. రోజువారీ పనులను పక్కనబెట్టి, సరదాగా విహరించాలనుకునేవారికి మంచి ఛాన్స్. విలాసవంతమైన భారీ క్రూయిజ్ షిప్‌లో సముద్రంలో విహరించే అవకాశం ఇప్పుడు మీముందు ఉంది. విశాఖపట్నంలో కార్డేలియా క్రూయిజ్ షిప్ విహారం ఈ నెల నుంచి మొదలుకానుంది. ఈ విషయాన్ని ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.విజయమోహన్ వెల్లడించారు. ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అధ్యక్షుడు.. కార్డేలియా క్రూయిజ్ షిప్ విహారం వివరాలను వెల్లడించారు. జూన్ 22 నుంచి జులై 15 వరకూ ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జూన్ 22వ తేదీన కార్డేలియా క్రూయిజ్ చెన్నై నుంచి బయల్దేరుతుంది. జూన్ 24వ తేదీ విశాఖపట్నానికి చేరుకుంటుంది.

## మోదీయే విశ్వగురువు.. ప్రపంచానికి మార్గదర్శి: సోము వీర్రాజు

**నెల్లిపాకలో బీజేపీ మండల కార్యాలయ ప్రారంభం**

**పార్టీ శ్రేణుల సమావేశంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు**







**ఎటపాక, జూన్ 10 (ప్రజాజ్యోతి):** భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నత స్థానానికి తీసుకెళ్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నిజమైన 'విశ్వగురువు' అని ఎమ్మెల్సీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు పేర్కొన్నారు. బుధవారం పోలవరం జిల్లా ఎటపాక మండలంలోని నెల్లిపాక కూడలి ప్రాంతంలో బీజేపీ మండల పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు నలజాల శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ శ్రేణుల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సోము వీర్రాజు మాట్లాడారు. మోదీ దౌత్యంతోనే శాంతి సాధ్యం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల మధ్య యుద్ధాలు కొనసాగుతున్నాయని, వాటి ప్రభావంతో చమురు, గ్యాస్ ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. భారత్--పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో ప్రధాని మోదీ వ్యూహాత్మక దౌత్యంతో పాటు 'ఆపరేషన్ సింధూర్' ద్వారా పరిస్థితిని త్వరగా అదుపులోకి తెచ్చారని కొనియాడారు. యుద్ధాల వల్ల కలిగే నష్టాలను ముందుగానే గుర్తించి దేశ ప్రయోజనాలను కాపాడే నాయకత్వం మోదీదేనని పేర్కొన్నారు. బీజేపీది సర్వజన సంక్షేమం బీజేపీ అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యతనిచ్చే పార్టీ అని సోము వీర్రాజు తెలిపారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన వ్యక్తిని దేశ ప్రధానిగా నిలబెట్టిన ఘనత బీజేపీదేనన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీపై కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు..హిందూ సమాజం ప్రకృతి, జీవరాశులను దైవస్వరూపంగా భావించే సంస్కృతిని కలిగి ఉందని, అలాంటి సమాజాన్ని మతోన్మాదిగా చిత్రీకరించడం సరికాదన్నారు. ప్రజా సంక్షేమమే ఎన్డీయే లక్ష్యం కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రధాన ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ పాలనకు 12 సంవత్సరాలు, రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు సోము వీర్రాజు సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అంతకుముందు నెల్లిపాక పర్యటనలో భాగంగా సోము వీర్రాజు స్థానిక ముత్యాలమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశ గమనాన్ని మార్చిన మోదీ పాలన

-మొదటిపేజీ తరువాయి

రాశారు. 12 ఏళ్ల కాలంలో మోదీ తెచ్చిన మార్పులు, సంస్కరణలను వ్యాసంలో వివరించారు. మోదీ ప్రధానిగా 4,399 రోజుల పాటు పని చేసి చరిత్ర సృష్టించిన సందర్భంగా చంద్రబాబు వ్యాసం రాశారు.

"నేషన్ ఫస్ట్" అనే నినాదంతో మోదీ పరిపాలన సాగించిన విధానాన్ని సీఎం ఆవిష్కరించారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పడంలో మోదీ సఫలీకృతుడయ్యారని ప్రశంసించారు. తన 5 దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎందరో ప్రధానమంత్రులను చూశానని, కానీ మోదీ దేశ ప్రాచీన సాంస్కృతిక వైభవాన్ని ఆధునిక పాలనతో అనుసంధానించిన తీరు అద్భుతమని ప్రశంసించారు.

**వికసిత్ భారత్-2047 లక్ష్యం దిశగా**

ప్రస్తుత భౌగోళిక రాజకీయాలు, ఆర్థిక ఒప్పందాలు వంటి విషయాల్లో భారత్‌కు అనుకూలంగా ప్రపంచ దేశాలు తీసుకుంటున్న నిర్ణయాల్లో మోదీ పాత్ర కీలకమని వ్యాఖ్యానించారు. యోగాకు అంతర్జాతీయ గుర్తింపు సాధించి పెట్టడంలో మోదీ కృషిని సీఎం వివరించారు. ప్రపంచంలో భారతదేశాన్ని తిరుగులేని ఆర్థికశక్తిగా నిలిపేందుకు మోదీ వేస్తున్న వ్యూహాత్మక అడుగుల గురించి ప్రస్తావించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ అద్భుతశక్తిగా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. 12 ఏళ్ల పాలనలో మోదీ తెచ్చిన డిజిటల్ విప్లవం గురించి విశ్లేషించారు. మోదీ నేతృత్వంలో దేశం వికసిత్ భారత్-2047 లక్ష్యాలను చేరుకుంటుందని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

**డిజిటల్ విప్లవం - ఆర్థిక శక్తిగా భారత్**

గత 12 ఏళ్లలో దేశంలో చోటుచేసుకున్న డిజిటల్ విప్లవాన్ని చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. జనధన్ ఖాతాలు, యూపీఐ (ఖా×), నేరుగా నగదు బదిలీ (ఐదీ) వంటి సంస్కరణల ద్వారా 51 లక్షల కోట్ల రూపాయలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి చేర్చి మధ్యవర్తుల దోపిడీకి మోదీ అడ్డుకట్ట వేశారని విశ్లేషించారు. ఒకప్పుడు ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ నేడు నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగడం మోదీ వ్యూహాత్మక అడుగుల వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు.

## విదేశీ పర్యటకులను రప్పించడమే లక్ష్యం

రాష్ట్రానికి విదేశీ పర్యటకులను రప్పించడం సహా పర్యాటక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. జాతీయ స్థాయి టూర్ ఆపరేటర్లతో ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల వివరాలను విదేశాల్లోని పర్యటకులకు తెలియజేయడం సహా వారు ఇక్కడికి వచ్చినపుడు పర్యటనకు ఏర్పాట్లు, వివరాలు తెలియజేయడం తద్వారా పర్యాటకులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకుంది. విదేశీ పర్యటకుల ద్వారా పెట్టుబడులు పెంచడం సహా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి దేశ, విదేశీ పర్యాటకులతో కళకళలాడేలా చేయడమే లక్ష్యంగా ప్రత్యేక దృష్టి పెట్టింది.

**ఇండియన్ అసోషియేషన్ ఆర్ టూర్ ఆపరేటర్స్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటకానికి పెట్టింది పేరు. అపార తీర ప్రాంతం ఉండటం సహా పలు పేరొందిన పర్యాటక ప్రాంతాలు, పాపికొండలు లాంటి అద్భుత నదీ పర్యటనలు, జలపాతాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయి.

స్థానికులకు వీటి గురించి తెలుసుకోవడం సులభమే కానీ ఇతర రాష్ట్రాల్లో, ఇతర దేశాల్లో

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,